ఉ. విశాఖ పరిస్థితి: - శ్రీప్రకాశంప్రకటన —2-వ పేజీ

ఆంధ్రరాష్ట్ర పత్రికా సంపాదకుల సభ —3-వ పేజీ

ఆంధ్రపత్రిక.

రాష్ట్రపతి అబాధ ప్రకటన —2-వ పేజీ

జిన్నాకు ఆంధ్ర ముస్లింప్రశ్న —4-వ పేజీ

The Andhra Patrika, Madras. | Regd. No: 1118. | Vol 32. | MONDAY, 27th August, 1945. | No. 123. | వెల ఒకఅణా. | Founder : K. Nageswara Rao.

'పంజాబ్‌లో 16వ శతాబ్దపు నిరంకుశ ప్రభువుల పాలన'

జపానుతో సంధి సంతకాలు సెప్టెంబరు 2-న జరుగును

జపాను ప్రజలలో తీవ్రనిస్పృహ

రాజభవనంముందు అనేక ఆత్మహత్యలు

గ్వాం, ఆగస్టు 26 : అమెరికా యుద్ధనౌక "మిస్సోరీ"పై సెప్టెంబరు 2-వ తేదీన జపానుకు మిత్ర రాజ్యాలకు మధ్య సంధి సంతకాలు జరగబోతున్నవని అడ్మిరల్ చెస్టర్ నిమిట్జ్ ప్రకటిస్తున్నాడు.

టోకియో ప్రాంతాన్ని ఆక్రమించడంలో 12 అమెరికన్ యుద్ధనౌకలు, 17 విమాన వాహకనౌకలు, 20 క్రూయిజర్లు, 101 డిస్ట్రాయర్లు. 24 డిస్ట్రాయర్ రక్షకనౌకలు, 6 ఇతర రక్షకనౌకలు (ఇవన్నీకూడా అమెరికనులవే) పాల్గొనబోతున్నవి.

అమెరికన్ నౌకాబలాలు ఈరోజు (ఆదివారం) సగామీ అఖాతంలో ప్రవేశించబోతున్నవని మనిలానుండి జనరల్ మెక్‌ఆర్థర్ ప్రకటిస్తున్నాడు.

మిత్రసేనలు జపానుపై దిగడంలో 48 గంటల విలంబనం వుంటుందని లోగడ ప్రకటించిన వార్తలో మార్పేమి వున్నట్లు తెలియడంలేదు.

జపాను-లోస్తాలో స్టుపాను విజృంభిస్తున్న కారణంచేత, మిత్రసేనలు మంగళవారంనాడుగాని దిగడానికి వీలుండదని అధికార ప్రకటన వెలువడింది.

ఆత్మహత్య పరంపర

తమను అన్యదేశీయులు జయించడం, విజేతలు తమ దేశంలో కాలుపెట్టడం జపానువారు గత చరిత్రలో కని విని ఎరుగరు. అమెరికన్ సేనలు టోకియో నగరంలో ఇక యథేచ్ఛగా విహరించబోతున్నవనే విషయాన్ని తలుచుకొని, ఆవేదన భరించలేక జపానువారు చాలామంది రాజభవనం ముందు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

ఈ వార్తను టోకియో రేడియో ప్రకటించింది. జపాను ప్రజలందరిలో తీవ్ర నిస్పృహ గోచరమవుతున్నదట.

'చిక్కేమీ వుండదు'

మిత్రసేనలు జపానులో దిగినప్పుడు చిక్కేమీ వుండబోదని అడ్మిరల్ రేమండ్ స్ప్రూయెన్స్ తెలియజేస్తున్నాడు. ప్రస్తుతం మనిలానగరంలో ఇతడి ఆధ్వర్యం కింపున్న అమెరికన్ నౌకాబలాలు జపానులో మిత్రసేనను దించడంలో సహాయపడతవి. జనరల్ మెక్‌ఆర్థర్ మరణులన్నిటినీ జపాన్‌వారు పాటిస్తారనే అనుకోవచ్చుననికూడా ఇతడి ఉద్దేశం.

టోకియోకు ఆవలగా సెప్టెంబరు 2-వ తేదీన అమెరికన్ యుద్ధనౌకలో లొంగుబాటు పత్రంపై సంతకాలు జరుగుతవి.

ఏదైనా అవసరం కలిగితే మిత్రసేనలు జపాను సేనలతో పోరాడడానికికూడా తయారుగానే వుంటవని రాయిటర్ ప్రత్యేక విలేఖరి డేవిడ్ గ్రాహం వ్రాస్తున్నాడు. రవాణా నౌకలనిండా మిత్రరాజ్య సైనికులు, ఆహారపదార్థాలు వుంటవి.

"దోస్తీ పనికిరాదు"

జపానువారితో మిత్రసేనలు దోస్తీ చేయకూడదనే ఉత్తర్వులు మిత్ర అధికారులు జర్మనీలోకంటే మరి కఠినంగా జపానులో అమలు జరుపుతారనికూడా ఈ విలేఖరి తెలుపుతున్నాడు. ఏ విషయంలో అయినప్పటికీ మిత్రసైనికులు జపానువారితో అతిశుభావంగా ఎంతవరకు అవసరమో, అంతవరకే వుండాలటకాని, అంతకుమించిన స్నేహభావాన్ని కనబరచకూడదట.

లొంగుబాటుతంతు నడిచేటప్పుడు, రాయల్ ఆస్ట్రేలియన్ నౌకాబలాలు కూడా టోకియో అఖాతంలో వుంటవని కాన్బెరానుంచి వచ్చిన కేబుల్‌వార్త తెలుపుతున్నది.

2 వ పేజీ చూడుడు

జపాన్ తీరంలో విజయప్రవేశం

383 నౌకలు తరలిపోతున్నవి

గ్వాం, ఆగస్టు 26. జపాన్ సముద్ర జలాలలో దాదాపు 383 మిత్ర రాజ్య నౌకలు విజయ ప్రవేశానికి ఈ ఉదయం ఉపక్రమించినవని రాయిటర్ ప్రత్యేక విలేఖరి జాక్‌స్మిత్ తెలియజేస్తున్నాడు. దాదాపు 1300 విమానాలు ఈ నౌకాబలాలకు అండగా వుండి జపాను ఆత్మాహుత్యా విమానాలు యెక్కడైనా దాగివున్న పేమోనని గాలిస్తున్నవి. ఈమిత్ర నౌకలు అడ్మిరల్ హాల్సీ అధ్వర్యం కింద టోకియో దిశగా తరలిపోతున్నవి. ఐదవ జార్జి, 'డ్యూక్ ఆఫ్ యార్క్' విమానవాహక నౌక "ఇండిఫెటిగబుల్" మొదలైనయుద్ధ ఓడలు, ఇంకా అనేక క్రూయిజర్లు ఈ నౌకాబలాలలో వున్నవి.

మెక్‌ఆర్థర్ ప్రకటన

అమెరికన్ నౌకాబలాలు సగామి అఖాతానికి కదలివెళ్లుతున్నవని జనరల్ మెక్‌ఆర్థర్ ప్రకటించాడు.

పండిట్ జవహర్‌లాల్ ప్రకటన

గఫర్‌ఖాన్ అరెస్టువిషయంలో అధికారులచర్య విమర్శ

'రానున్న రెండు సంవత్సరాలూ కాంగ్రెస్ ఉద్యమంలో మహత్తరమైనవి'

రావల్పిండి, ఆగస్టు 25 : 'ఏచో రెండు సంవత్సరాలూ కాంగ్రెసు ఉద్యమంలో మహత్తరమైనవిగా ఉంటాయి. గడచిన మూడు సంవత్సరాలలో కాంగ్రెసు దాదాపు బలపడింది. అపూర్వమైన దమననీతికి గురిఅయినప్పటికీ, నాయకులు అనుకోకుండానే చాలా తప్పులుచేసినప్పటికీ కాంగ్రెస్ విజయవంతంగా బయటపడ్డది' అని పండిత జవాహర్‌లాల్ నెహ్రూ నిన్నరాత్రి ఇక్కడ ఒక బహిరంగ సభలో ఉపన్యసిస్తూ అన్నాడు.

పంజాబులో పార్టీకక్షలు ప్రబలంగా ఉన్నాయనీ, అవి లేకుండాపోవాలనీ ఆయన నొక్కి చెప్పాడు.

ఆటక్ వంతెన ఉదంతం

ఖాన్ అబ్దుల్ గఫర్‌ఖాన్ అరెస్టుకు సంబంధించిన ఆటక్ వంతెన ఉదంతాన్ని గురించి మాట్లాడుతూ, ఆటక్ జిల్లా మేజస్ట్రేటు చర్యతీసుకొనడానికి ముందు పంజాబు ప్రభుత్వంతో సంప్రతించి ఐనా ఉండాలి, లేదా పంజాబు ప్రభుత్వం పోలీసుఉద్యోగి మాటకుగానీ, ఐ. సి. ఎస్. ఉద్యోగి మాటకుగానీ ఎదురుచెప్పలేకపోయి ఉండాలి, అని నెహ్రూ అన్నాడు.

పంజాబులో ఇప్పుడు ప్రభుత్వం సాగిస్తున్నది 16-వ శతాబ్దానికి చెందిన నిరంకుశ ప్రభువులనీ, ప్రజా మంత్రివర్గాలు వారిని అదుపులో ఉంచలేకపోతున్నాయనీ, అటువంటి ఆనవాయితీ ఉత్తరువును పంజాబు ప్రభుత్వపు ఉద్యోగి ఎవరైనా సరే తనకు అంగచేసినట్లయితే, అది తన ఆత్మగౌరవానికి భంగం కలిగిస్తుందికనుక దానిని చించిఅవతలపారవేసి ఉల్లంఘించేవాడనని కూడా నెహ్రూ అన్నాడు.

లీగూ, మహాసభా

ముస్లింలీగూ, హిందూమహాసభా అనుసరిస్తున్న విధానాలనుగురించి మాట్లాడుతూ, ఈ రెండు మత సంస్థలూ పోరాట కార్యక్రమాన్ని ఎప్పుడూ అవలంబించలేవనీ, ఒక్కసారికూడా అవి పోరాడలేవనీ, వాటి నాయకులు క్రియాహీనులనీ నెహ్రూ అన్నాడు.

స్వాతంత్ర్యోద్యమానికి వారు చేసిన చేటుకూ ప్రపంచానికి తెలుపవలసిందని నెహ్రూ సవాల్ చేశాడు.

హిందూలీగూ తమ మతస్థుల విషయమే ఆలోచిస్తూ వచ్చాయనీ, కాంగ్రెసేమో ఎప్పుడూ యావద్భారత జాతి మంచి విషయం ఆలోచిస్తుందనీ, కాంగ్రెస్‌లో అందరికీ ప్రవేశావకాశం ఉందనీ నెహ్రూ అన్నాడు.

పాకిస్థాన్

ముస్లింలీగు పాకిస్థాన్‌కోర్కెను గురించి మాట్లాడుతూ అది ఎట్లా ఏర్పడాలో, ఏరీతిగా ఉండాలో ఒక నిర్వచనం గానీ, ఒక ప్రతిపాదన గానీ లేదనీ, రాష్ట్రపతి జిన్నా ఇటీవల ప్రకటించినట్లు ఈ దేశంతో కలిసి ఉండడం ఇష్టంలేని వారిని ఎవ్వరూ బలవంతపెట్టరనీ నెహ్రూ అన్నాడు.

'స్వతంత్ర భారత సైన్యం'

'స్వతంత్ర భారతసైన్యం' గతి ఏమౌతుందన్న విషయమై మాట్లాడుతూ, ఆ సైన్యం తాలూకు ఉద్యోగుల విషయంలోనూ, సైనికుల విషయంలోనూ తెరవాటున ఏమి జరుగుతున్నదో ప్రభుత్వం ప్రజలకు తెలియచేయాలనీ, అంతర్జాతీయ న్యాయసూత్రం ప్రకారం వారిని తిరుగుబాటుదారులుగా ఎంచి విచారించడానికి వీలులేదనీ, బందీలుగా మాత్రమే ఎంచాలనీ నెహ్రూ అన్నాడు.

ఈ విషయంలో పంజాబు ప్రధాని మాలిక్ ఖిజర్‌హయత్ ఖాన్ తివానా పట్టించుకొని, పూనికతో ఈ పంజాబీవీరుల ప్రాణాలను కాపాడాలని నెహ్రూ అన్నాడు.

పిండిదాద్రుల తరఫున లాలాసురుసరన్ సింగ్ భోల్లా నెహ్రూకు 25 వేల రూపాయలూ, సన్మానపత్రం ఇచ్చారు.

సభవారు సుభాష్‌బాబు మరణానికి సంతాపం తెలియచ్చుచూ తీర్మానించారు.

2 వ పేజీ చూడుడు

ఇండో-చైనా భవిష్యత్తు పెద్దసమస్యే

ప్రెసిడెంట్ ట్రూమన్‌కు డిగోల్ ఆక్షేపణ?

(యునైటెడ్ ప్రెస్)

లండన్, ఆగస్టు 25 : ప్రముఖరాజ్యాలు పరిష్కరించవలసిన సమస్యలలో ఇండో-చైనా సమస్య గడ్డు సమస్యగా పరిణమించవచ్చు. ఇండోచైనాలో ఉత్తర భాగాన్ని చైనావారు, దక్షిణ భాగాన్ని ఆగ్నేయ ఆసియా సైన్యాధ్యక్షుడు ఆక్రమించి మిలిటరీ పరిపాలన సాగించవలసి వుంటుందని వెలువడిన మిత్రరాజ్య ప్రకటన ఫ్రెంచి అధికారవర్గాలను కల్లోలపరిచింది. ఫ్రెంచి ప్రతిష్ఠను, పలుకుబడిని బుద్ధిపూర్వకంగా భంగపరచడమేనని ఫ్రెంచివర్గాల భావన. జనరల్ డిగాల్ ప్రెసిడెంట్ ట్రూమన్‌కు ఆక్షేపణ తెలిపినట్లు ఇండియాలో యునైటెడ్ ప్రెస్ విలేఖరికి తెలుస్తున్నది. అగ్రరాజ్య విదేశాంగ మంత్రులు ఈ విషయాన్ని చర్చిస్తారు. ఇదివరలో సయాం కొన్ని ఇండోచైనా ప్రాంతాలను కలుపుకున్నది. ఆ ప్రదేశం హక్కుల విషయంకూడా ఒక ప్రశ్నగానే పరిణమిస్తుంది.

ఫ్రాంకోప్రభుత్వ అవసాన ఘడియలు

లండన్, ఆగస్టు 25: స్పెయినులో జనరల్ ఫ్రాంకో ప్రభుత్వానికి అవసాన ఘడియలు సమీపించినవి. ఇక్కడ విషయజ్ఞులైనవారు. ఈ అభిప్రాయాన్ని తెలియజేస్తున్నారు. ప్రస్తుత స్పానిష్ ప్రభుత్వం రెండేండ్ల అమెరికా అధ్యక్షుడు విముఖభావాన్ని ప్రకటించినందువల్లనే ఈ అభిప్రాయం ఏర్పడింది. స్పెయినులో ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడాలని స్పానిష్ కొత్త విదేశాంతర్మంత్రి సైతం ప్రకటించాడు.

చేనేతపారిశ్రామికులకష్టాలు

ఆచార్యరంగా ప్రయత్నము

న్యూఢిల్లీ, ఆగస్టు 24. ఆచార్యరంగా (అఖిల ఇండియా హోండియాం వీవర్స్ కాంగ్రెసు) అధ్యక్షుడు గవర్నమెంటు ఇండస్ట్రీస్ కార్యదర్శి సర్. అక్బర్ హైదరీని కలిసుకొని నూలు సరఫరా సరిగాలేకపోయినందువల్ల చేనేత పారిశ్రామికులు పడుతున్న బాధలను వివరించి కనీస వేతనము నిర్ణయించవలసిందిగా కోరినారు.

బల్గేరియా ఎన్నికల వాయిదా

మిత్రరాజ్యాల సూచనకు రష్యా ఆమోదం

లండన్, ఆగస్టు 22 : మిత్రరాజ్యాల కంట్రోలు కమీషను సలహా ననుసరించి బల్గేరియాప్రభుత్వం ఎన్నికలను వాయిదా వేసినది. లండన్ రాజకీయవర్గాలలో ఇది ఎంతో సంతృప్తిని కలిగించినది. బల్గేరియాలోని కంట్రోలు కమీషనుకు చెందిన రష్యా ప్రతినిధి ఇతర మిత్రరాజ్యాల సలహాను ఆమోదించియుండుట అత్యంత ప్రధానమైన విషయముగా ఇచట భావించుచున్నారు.

ఎన్నికలు జరుగుటకు పరిస్థితులు ఏగూ అనుకూలంగా లేవని బ్రిటన్ అమెరికా ప్రతినిధులు బహిరంగా చెప్పినారు. కాని రష్యన్ పత్రికలు ప్రస్తుతపు ఎన్నికల పద్ధతిని నాశ్నించినందున పరిస్థితులు కొంతకాలం క్లిష్టమైనవి. మిత్రరాజ్యాల మధ్య తగాదాలు రాగలవని అందరూ భయపడినారు. కాని ఇప్పుడు పరిస్థితులు సక్కబడినవి.



మణిలాలో జపాన్ లొంగుబాటు పత్రమును మిత్ర అధికారులకు ఇస్తున్న జపాన్ ప్రతినిధి టోరషిరోకవాచీ.

నాలుగేళ్లసాహచర్యఫలితం

బ్రిటిష్ కార్మికప్రముఖులలో మార్పు

బెవిన్ తొలిప్రసంగంపై వ్యాఖ్యానం: మరొక యుద్ధానికి ధారి తీస్తున్నదని సూచన

[యునైటెడ్ ప్రెస్]

లండన్, ఆగస్టు 25. బ్రిటిష్ విదేశాంగ విధానాన్ని వివరిస్తూ ఎర్నెస్ట్ బెవిన్ చేసిన ప్రకటనలో అనేక ఆశలు తొలగిపోయినవని న్యూయార్క్ రేడియో వ్యాఖ్యాత ఫ్రాంక్ కింగ్ డం తెలియజేస్తున్నాడు.

"అధికారంకోసం పాత ప్రాకులాట యథాప్రకారం సాగుతుందన్న మాట. తృతీయ ప్రపంచ సంగ్రామానికి దారితీస్తున్నట్లే లెక్క. గత మ్యూనిక్ సమాలోచన నాటి వైఖరే యిప్పుడూ ద్యోతకమవుతున్నది. ఎలా మాచి నా తిరిగి సామ్రాజ్యవాదపు నాదప్రతిధ్వనే వినిపిస్తున్నది," అని ఈవ్యాఖ్యాత అంటున్నాడు.

బ్రిటిష్ సోషలిస్టువర్గాల ఆశలన్నిటినీ బెవిన్‌తొలి ఉపన్యాసం నిరాశలుగా మార్చివేసిందని అమెరికన్ లిబరల్‌వర్గాల అభిప్రాయం. ఆరుమాసాలు సహవాసం చేస్తేవారు వీరవుతారని సామెత. అదే విధంగా నాల్గు సంవత్సరాలపాటు కలసి పని చేయడంవల్ల కార్మికనాయకులు కూడా టోరీలుగా మారిపోయినట్లు కనిపిస్తున్నది.

ఇండియా డిఫెన్సు శాసనము

కనీసంపద్దెనిమిది మాసాలు ఉంటుంది

న్యూఢిల్లీ, ఆగస్టు 25: డిఫెన్సు ఆఫ్ ఇండియాశాసనము యింకా కనీసము పద్దెనిమిది మాసాలుఅయినా అమలులో ఉంటుందని యిక్కడి తెలిసినవారు అంటూ ఉన్నారు. అయితే ఈలోపల ఆ శాసనములో కొన్ని నిబంధనలు అనవసరమయినవి ఆచరణలో ఉండవు.

యుద్ధము అయిపోయిన తరువాత ఆ శాసనము ఆరుమాసాలు మాత్రమే అమలులో ఉండవలెను. అయితే శాసనకర్తలు అధికారరీత్యా యుద్ధముఅయిపోయినట్లు ప్రకటించినతేదీమీద ఈ గడువు ఆధారపడుతుంది. మొట్టమొదట ప్రపంచ యుద్ధము 1918 వ సంవత్సరములోనే అయిపోయింది. కాని శాసనసభవారు 1921 వ సంవత్సరము ఆగస్టు 31 వ తేదీవరకున్నూ యుద్ధము అయి ఆ తేదీని 1920 వ సంవత్సరము పార్లమెంటువారుచేసిన శాసనాన్ని అనుసరించి తేదీ నిశ్చయము చేసినారు. బ్రిటీషుప్రభుత్వమువారు యుద్ధము అయిపోయినట్లు నిశ్చయించే తేదీకిన్ని భారతదేశానికిన్ని సంబంధములేదు. ఆతేది భారతదేశానికి అన్వయించదు.

ఇండియా గవర్నమెంటు శాసనము 102 వ సెక్షనునుపట్టి కేంద్రశాసన సభవారు ఈ విషయములో స్వతంత్రముగా ప్రవర్తించడానికి వీలులేదు. సైనికోద్యోగము సంపూర్ణముఅయ్యే పర్యంతమున్నూ అనగా 1946 వ సంవత్సరము శీతాకాలం వరకున్నూ అమలులో ఉంటుంది. ఆతేది తరువాతనయినా యుద్ధముపల్ల వచ్చిన అనిష్టాలు తీరిపోతవని తోచదు. అనేక రాష్ట్రీయ విషయాలను నాల్గు అయిదు సంవత్సరాలవరకున్నూ కేంద్రమే చక్కబెట్టవలసి ఉంటుంది. అనగా 1950 వ సంవత్సరము వరకున్నూ అమలులో ఉండవచ్చును. ఈలోపల యిందుకోసము ఇండియా శాసనములో సవరణలు జరిగితే జరగవచ్చునుకూడాను.

ఆసియాలో చైనాఆశయాలు

జనరలిస్మో చాంగ్‌కైషేక్ ప్రకటన

"కొరియా, వెలుపలి మంగోలియాలు స్వతంత్రదేశాలు కావాలి"

లండన్, ఆగస్టు 25 : చైనా లక్ష్యములను వివరిస్తూ జనరలిస్మో చాంగ్‌కైషేక్ ఒక దీర్ఘప్రకటన చేసినారు. (తొలి భాగం నిన్నటి పత్రికలో ప్రకటింపబడింది). బ్రిటన్‌తో రాయబారములు జరుపనిది హాంగ్‌కాంగ్ ప్రతిపత్తిలో ఎట్టి మార్పూ జరుగదని స్పష్టంచేసిరి. జపాన్ ఆక్రమణకు సన్నాహములు అన్నీ పూర్తిఅయినవి. దాంతోబాటు హాంగ్‌కాంగ్‌లో జపాన్ లొంగుబాటు మరతులను ఎవరు అంగీకరించవలెను అనే విషయమున్నూ తేలిపోయినవి. రాయల్ నేవీకి చెందిన ఉద్యోగే జపాన్ లొంగుబాటును ఆ రంగములో అంగీకరిస్తారు.

ఆసియా రాజ్యాలయెడల చైనా అనుసరించు విధానమును స్పష్టము చేయుచూ చాంగ్ ఇలా ప్రకటించినారు.

"బర్మా, సయాం, ఫ్రెంచి ఇండోచైనాలు సంపూర్ణ స్వాతంత్ర్యమును పొందగలుగుటకు స్నేహభావంతో సహాయం చేయాలి.

"వెలుపలి మంగోలియాకు స్వాతంత్ర్యం ఇచ్చివేయాలి. టిబెట్‌కు స్వపరిపాలన అధికారం ఇవ్వాలి."

"వెలుపలి మంగోలియా, టిబెట్ దేశాల జాతిసమస్యలకు పరిష్కారమును సాధించుటే చైనా ప్రధాన విషయములో ఒకటి. టిబెట్‌కు మాత్రమే స్వపరిపాలనాధికారం ఇవ్వడానికి కమ్యూనిస్టుల నేతృత్వం కాంగ్రెస్ తీర్మానించింది. చైనా, బర్మా, సయాం దేశాలమధ్య స్నేహసంబంధాలు ఏర్పడి పెంపొందగలవని ఆశిస్తున్నాను.

"మంచూరియాలో తిరిగి చైనా పరిపాలనను నెలకొల్పనేమో, ఫారోమ్జా, పెస్కడోరె దీవులను స్వాధీనము చేసుకోవడమూ, కొరియాకు సంపూర్ణస్వాతంత్ర్యము నిచ్చివేయడమూ ఇవే చైనా లక్ష్యములు. వీటిని సాధించడానికి సందర్భంలో జాతీయ స్వాతంత్ర్యం స్వేచ్ఛ అనే పదాలుఅర్థరహితమవుతవి."

ఏ. ఐ. సి. సి. సమావేశం

కృపలాని ప్రకటనము

బొంబాయి, ఆగస్టు 25 వెంటనే కాంగ్రెసు మామూలు కార్యక్రమము ప్రారంభము చేయవలసిందని ఆచార్య జె. బి. కృపలాని ప్రకటనచేసినాడు. అలహాబాద్‌లోఉన్న కేంద్ర కార్యాలయముతో ఆయా కాంగ్రెసు కమిటీల కార్యదర్శులు తక్షణము ప్రమేయము కలుగజేసుకొని ఆయాకమిటీల అధ్యక్షులచేతనూ కార్యదర్శుల చేతనూ వారి వారి సముల సహెడ్ ఆఫీసుకు తెలియజేయవలెను.

"ఆల్ ఇండియా కాంగ్రెసుకమిటీసమావేశము సెప్టెంబరు మాసాంతములో కానీ నాల్గోవారములో కానీ జరగవచ్చును. కింతకు మూడుసంవత్సరాలలోనూ ఆయా రాష్ట్రాలలో లోపించిపోయిన సభ్యుల స్థానాలకు ఆయా రాష్ట్రకాంగ్రెసు కమిటీలవారు సభ్యులను పూర్తిచేయవలెను. లోపించిపోయిన సభ్యులను ఆయా రాష్ట్రీయ కమిటీల నిబంధనలను అనుసరించి పూర్తిచేయకమున్నా మార్గాంతరము లేదు.

కాంగ్రెసు వర్కింగ్ కమిటి

బొంబాయి, ఆగస్టు 25: కాలాత్వరగా అనగా వచ్చేవారములోనే కాంగ్రెసు వర్కింగ్ కమిటి సమావేశము పూనాలో జరుగుతుందని తెలుస్తూఉంది. ఏమంటే గాంధీజీ వల్లభాయి పటేలున్నూ పూనాలోనే ఉంటూఉన్నారు. 1942 లో బొంబాయి రాష్ట్రీయులో జరిగిన ఘటనలన్నిటినిగురించి బొంబాయి రాష్ట్రీయ కాంగ్రెసు సంఘసభ్యులు రిపోర్టు తయారు చేస్తున్నారు. అది సుమారుగా 2 వేల పేజీలు వుపయోగపడేసిన కాయితాలు ఉంటుంది. దానిని వర్కింగ్ కమిటివారికి సమర్పిస్తారు.

పాంఘీ భవిష్యత్తు

బ్రిటిష్‌వారి ఆదుర్దా

లండన్, ఆగస్టు 26: దూరప్రాచ్య వ్యవహారాలలో ఆరితేరినవాడు ఓ. ఎం. గ్రీన్ లండన్ "అబ్జర్వర్" పత్రికలో పాంఘీ భవిష్యత్తునుగురించి బ్రిటిష్‌వారు ఆదుర్దాపడుతున్నట్లు వ్రాస్తున్నాడు. ఈవ్యాసంలోని ఇతర విషయాలు: "ఆసియా ఖండమంతటిలో అతి ఐశ్వర్యవంతమైన మూడు నగరాలలో పాంఘీ ఒకటి. బ్రిటిష్‌వారికి హాంకాంగ్ ఎంత ముఖ్యమైనదో, పాంఘీ కూడా అంతముఖ్యమైనది. పాంఘీలో బ్రిటిష్‌వారికి భూములు, భవనాలు, బ్యాంకులు, మిల్లులు, ఆఫీసులు, నూనెలు జలయంత్రాలు, గ్యాస్, కర్మాగారాలు, గిడ్డంగులు మిగతా రాజ్యాలకంటే ఎక్కువగా వున్నవి. సూరదృష్టితో పనిచేయవలసిందని బ్రిటిషుప్రభుత్వానికి ముందుగా పదేపదే హెచ్చరిక చేసినప్పటికీ లాభం లేకపోయింది. పాంఘీలో బ్రిటిష్‌హక్కులను ఆస్తులను కాపాడడానికి కొన్ని వారాలక్రితమే ఒక ఉద్యోగిని నియమించారు. కాని, ఏమిలాభం ఆలస్యం జరిగింది. పాంఘీకు ఇప్పటికీ అంతర్జాతీయ సెటిల్మెంటు కించనే పరిగణించాలి. ఈ ప్రధాన నగరంపై చైనా అధ్యక్షునికింద పనిచేసే సంయుక్త విదేశీసంఘం యాజమాన్యాన వుండడం మంచిది.

బెంగాల్ నాగపూర్ రైల్వే

... స్టేషన్లలో మీ వద్ద బరువు సామానులుంటే, వాన్ని కంటే మీరు మీ పెట్టెలలో నుంచి తీయించి ప్రక్క వాకిలో వేయిస్తారు. అటువంటి సామానులను మీరు బయలుదేరే స్టేషనువద్దనే బుకింగు చేయించండి. అన్నిటి కంటె ముఖ్యంగా గమనింపవలసింది

రాత్రికాగా ప్రయాణము చేయండి.

ఇండియన్ బ్యాంక్ లి.

హెడ్డాఫీసు:
"ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు"
నార్త్రుబీచిరోడ్, మదరాసు.

లోకల్ ఆఫీసులు:
యెస్ప్లనేడ్, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయనగర్, మౌంటురోడ్డు, పరకువాకం.
బొంబాయిలోను, మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనస్థలాల్లో బ్రాంచీలు నట్ఆఫీసులు కలవు.

జారీచేసి, చందా వేయబడిన

మూలధనము రు.	60,00,000
చెల్లించినమూలధనము ..	33,66,622
రిజర్వుఫండు ..	35,00,000
30-6-45 తేదికి డిపాజిట్లు	12½ కోట్లు

అన్నిరకముల బ్యాంకింగు వ్యాపారము చేయబడును

వివరములకు బ్యాంకు యే ఆఫీసునైనవ్రాసి తెలిసికొనవచ్చును.

ఎన్. గోపాల అయ్యర్,
కార్యదర్శి.

B.N. 101.

FREE FREE FREE
YOUTH
& MARRIAGE PROBLEMS

వివాహమైన ఏ స్త్రీగాని పురుషుడు గాని వైవాహికసమస్యల గురించి తమకు పూర్తిగా తెలియనిదో క్షేమముగా నుండగలరా? ఈ రోజులలో స్త్రీపురుషు లనేకులు తమ ఆరోగ్యమును ఆనందమును పోగొట్టు కొనుచున్నది కేవలము విషయపరిజ్ఞానమున వారు ఒక తరము వెనుకబడి యుండుటచేతనే. ప్రజల యోగక్షేమమునకై మేము మా పుస్తకములో సంతానము కోరిన వ్యవధిని కలుగుట, వివిధ వయసులలో పటుత్వము కాపాడుకొనువద్ధతులు. మీ అంగ నిర్మాణమందలి లోపములను జయించు మార్గములు. స్త్రీపారిశుద్ధ్యము మొదలగు వివాహ సమస్యల గురించి ఆధునిక శాస్త్ర వద్ధరులను తెల్పియున్నాము. సార్థక మగు వివాహము. సంతోషకర మగు మగతనము, జవసత్వ సంపూర్ణమగు ఆరోగ్యములకు మూలాధార మగు మానవజీవితాంశమును గురించి తెలిసికొనుటకు ఈ పుస్తకము నుపయోగించు కొనవలసినదిగా ప్రజలను మనఃపూర్వకముగా కోరుచున్నాము. విజ్ఞానఖనియగు నీ పుస్తకము మీకు ఉచితముగా పంపగలము. మాషు వ్రాయండి.

HYGIENIC PRODUCTS,
P.O. Box 145, Fort, Bombay.

కుష్ఠు
బొల్లి, సెగ, సవాయి, మొదలైన
సకల మేహములకు
గ్యారంటీ చికిత్స.
10 వత్సరములో క్యాటలాగులు, యోగ్యతాపత్రములు
ఉచితము
రెడ్డి అండ్ కో (రిజిస్టర్డు)
గోపాలపురము, తణుకు.



జిల్లా ఏజంట్లు కావలెను.





ప్రసిద్ధిచెందిన చిట్టీడైమండ్ ఆయిల్ ఎక్స్పెల్లరులు
భారతదేశమున తరతరాల నుంచి చేలకొలది పనిచేయుచున్నవి.
ఇంజనీర్లు, బెజవాడ.
పూర్తి సమాచారముతో కూడిన పత్రము కావలసిన వారికి రాయవలెను
కె. యల్. నరసింహారావు
అండ్ సన్సు,

ఉత్తరవిశాఖ కరువు

ప్రకాశంగారి ప్రకటన

ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు సంఘాధ్యక్షులు టి. ప్రకాశంగారు, యిట్లు ప్రకటించుచున్నారు.

ఉత్తర విశాఖలో నేను మూడు రోజులు మిత్రులతో కలసి సంచారం చేసితిని. అచట నిజపరిస్థితులు స్వయంగా తెలుసుకుందామని వెళ్లితిని. మాసి ఆమదాలవలస, శ్రీకాకుళం, పళాస మున్నగు స్థలములు చూచేము. లేబరు డిపార్టుమెంటువారు మాకు రవాణా యేర్పాటులు చేసి, కరువు సహాయ కేంద్రాలు, ఉచిత భోజనశాలలు, ఆస్పత్రులు చూపిరి. ప్రభుత్వంవారు స్థాపించినవి, డా॥ నరుమూర్తిగారి ఆస్పత్రి అన్నిచూచితిమి. కొన్ని ప్రాంతాల మూడు నెలల మలేరియా ప్రజలను పీడించుచున్నది. ఇండియా ప్రభుత్వం వారు అనాథ బాలబాలికలను కూడదీసి శరణాలయం స్థాపించిరి. వారికి విద్య, పనులు నేర్పుచున్నారు. ఇట్లాంటి సంస్థలు ఫలంగా ఉంచుతారని ఆశిస్తున్నాను.

కాంగ్రెసు ప్రచారకులును గత మూడేండ్లు జెయిళ్లలో నుండియు, పీలయినంత సహాయం చేస్తున్నారు. లేబరుశాఖవారు అదివరకు కాంగ్రెసువారు స్థాపించి వదలిన గృహపరిశ్రమల సంస్థలను కొనసాగిస్తున్నారు. దీనిబట్టి భారతదేశ భావి అభివృద్ధికి రాట్నము గృహపరిశ్రమలు ఎంతగ తోడ్పడగలవో రుజువును చున్నది. కాంగ్రెసువారు, ప్రభుత్వంవారు యిపు డిచట చేస్తున్న సహాయ కార్యాలు నిరవధికము నిర్వహింపబడాలి. ముఖ్యంగా బర్మా నుండి బంధుమిత్రులను ఆస్తులను విడచి వచ్చినవారందరికి తిరిగి స్థిరనివాసాలు వారి దేశంలో లభించేవరకు సహాయం చేయాలి.

భావి కర్తవ్యం గూర్చి నిర్ణయించేముందు కొన్ని వివరాలు తెలుసుకోవాలి. కనుక ముగ్గురు పెద్దలను ఒక విచారణ సంఘంగా నియమించితిని. వారి నివేదిక రాగానే ముందు కర్తవ్యం నిర్ణయింతును. ఉ. విశాఖలో వసూలయిన ద్రవ్యం స్టూడెంటు కాంగ్రెసునకు, యితర యువజన సంస్థలకు, జాతీయ మున్సిపులకొరకు ఉద్దేశింపబడినవి. వేరొక కార్యసంఘమునకు (టి. విశ్వనాథం అబ్బురు రహీమాను, దుక్కా సూర్యనారాయణ రెడ్డిగార్లు) పంచిపెట్టితిని.

* * *

ప్రకాశంగారికి సన్మానపత్రం

ఆం. రా. కాం. సంఘాధ్యక్షులు శ్రీ ప్రకాశం పంతులుగారికి సన్మానపత్రము సమర్పించు విషయము నాలో చించుటకు 14 సరు కార్పొరేషను సభ్యులు నోటీసు పంపియుండినందు అందుకు ప్రత్యేక సమావేశము జరుగునని మేయరుగారు తెలిపిరి.

ప్రకాశంగారికి సమర్పించే సన్మానపత్రం తెలుగులోనే ఉండేటట్లు తెలుగు సభ్యులు పట్టుపట్టవలెనని శ్రీ తట్టా రాఘవాచారిగారు మాకు వ్రాయుచున్నారు.

* * *

మదరాసు కార్పొరేషనులో ఎ.ఆర్.పి. ఉద్యోగాలు చేసినవారికి 1945 జనవరినుండి ఎక్కువ కరువు భత్యాలు యిచ్చుటకు ప్రభుత్వంవారు అంగీకరించిరి. అందుకని రూ 12,000 మంజూరు చేసిరి.

* * *

కార్పొరేషను ప్రాథమిక పాఠశాలనవాలు నిర్మించుటకు రూ 50,000 మంజూరులను ప్రభుత్వంవారు ఒసంగిరి.

శ్రీమతి విశ్వనాథ్ శివరాజుగారు అన్నామలై విశ్వ విద్యాలయం సెనేటు సభ్యురాలుగ నియమింపబడిరి.

నేరాలు తక్కువ

1944 సం॥నందు పోలీసుశాఖా పరిధిలనా నివేదికయందు, అవత్సరం అన్నిరకాల నేరాలు తగ్గిపోయినట్లు తెలుపబడినది. యుద్ధంవలన పనులు ఎక్కువ దొరకుట, సంటలు బాగుండుట పోలీసువారి శ్రద్ధ యిందుకు కారణమని తెలుపబడెను.

దొమ్మి, అక్రమసంఘాల చర్యలు కొద్ది ఎక్కువయినవి. పదిచోట్ల పోలీసువారి తుపాకులు కాల్చవలసివచ్చెను. కార్మిక సమ్మెగట్టలు 52 నుండి 79 వరకు పెరిగినవికాని ప్రజాశాంతికి భంగం కలుగలేదు.

"బ్రతికిఉండి ఎన్నో పనులు చేయవలసినవాడు"

సుభాష్‌చంద్రబోస్ అస్తమయం: రాష్ట్రపతి ఆజాద్ విచారం

శరత్‌బోస్ ప్రభృతులవిడుదల చేయవలసిందని ప్రభుత్వానికి హెచ్చరిక

శ్రీనగరు, ఆగస్టు 25: మౌలానా అబుల్ కలాం ఆజాద్ సుభాషచంద్రబోసు మరణించినాడన్న వార్తను గురించి ఈ విధముగా ప్రకటించినాడు.

"ప్రవాసములో ఉన్న సుభాషచంద్రబోసు మరణించిన విషయ పరిస్థితులవార్తకు ప్రతివారున్నూ భారతదేశములో సుఖిస్తారు. చిన్నప్పటినుంచి అతడు అత్యుత్సాహముతో హిందూదేశ స్వాతంత్ర్యముకోసము తన కాలమునంతా వినియోగించినాడు. అసంతృప్తితో అత్యుత్సాహముతో ఏకమనస్కుడయి ఆలక్ష్య సిద్ధికోసము పని చేసినాడు. చాలా చిన్న వయస్సులోనే దేశభక్తులలో అత్యున్నత పీఠము అలంకరించినాడు. ఆయన జాతీయదృష్టిలో అత్యుత్తమ స్థానాన్ని (అనగా కాంగ్రెసు అధ్యక్ష పదవిని) ఆయన కిచ్చినారు. ఆయన దేశభక్తి అమోఘము. పరవిషమ పరిస్థితులలో తేస్పష్టపడునువేసినాడు. లేకపోయినట్లయితే ఆయన మనుష్యనేఉండేవాడు. బ్రతికిఉండి ఎన్నోపనులు చేయవలసినవాడు ఇంత అకాలముగా అంతటి దారుణ పరిస్థితులలో మరణించడము కన్నా ఘోరమైన దుఃఖము మరొకటి ఉండదు.

ఈచనిపోయినవానినిబట్టి అతనికుటుంబీకులు శరత్ చంద్రబోసు మొదలైన వారిని అత్యరాజ్యాలవారితో సంబంధము ఉన్నవారినిగా ఆశంకించడము అయింది. వారు చాలాకాలము కారాగారశిక్షను అనుభవించినారు. ఇప్పుడు యుద్ధముఅయిపోయింది. సుభాషచంద్రబోసున్నూ మరణించినాడు. ఇంకా చారినంచరినీ కారాగృహములో అట్టిపెట్టవలసిన అగత్యము ఏమిన్నీ లేదు. వారిని విడుదల చేయవలసిందని దేశములో ఇప్పటికే చాలాసంఘాలవారు తెలియజేసినారు. అందువల్ల వారిని గవర్నమెంటువారు వెంటనే విడుదలచేస్తారని నేను ఆశిస్తున్నాను.

గోవిందవల్లభ పంతు ప్రకటన

లక్నో, ఆగస్టు 25: పండిత గోవింద వల్లభ పంతు ప్రకటనము.

విదేశీయక్రాంత నిర్మూలనము దేశీయ దాస్యమోచనము సుభాషచంద్రబోసు ఉవ్వత్తున్నవా విశ్వసించినాడు. అందుకు అతడు ఎప్పటికప్పుడు తోచినట్లుగా తక్కిన విషయాలను గమనించకుండా జీవితాన్ని ధారపోసినాడు. హిందూదేశ స్వాతంత్ర్య చరిత్రలో ఆయనకు విశిష్టస్థానము ఉంది.

ఇప్పుడు యుద్ధము అయిపోయింది. జపానువారి బాధయున్నూ తీరిపోయింది. ఇంకా శరత్ చంద్రబోసును కారాగారములో ఉంచడానికి ఏ కారణములున్నూ లేవు. బెంగాలులో మంత్రివర్గములు ఉన్నప్పుడు ఆయనను విడుదల చేయవలసిందిగా ఆ రాష్ట్రీయులున్నూ దేశీయులున్నూ అనేకమార్లు కోరినారు. యుద్ధము జరుగుతూ ఉండగా బందీలనుగా చేసిన వీరిని యిప్పు డెంతమాత్రము జయిలులో ఉంచడము ధర్మంకాదు. ఇక నేమాత్రము ఆలస్యము చేయకుండా వీరి నందరిని విడుదల చేయవలెను."

నాగపూరు మున్సిపాలిటి తీర్మానం

నాగపూరు, ఆగస్టు 25: నాగపూరు మున్సిపాలిటివారు సుభాషచంద్రబోసు గౌరవార్థము ఈనాటి సమావేశము ఆరంభము కాగానే వాయిదా వేసినారు. "దేశానికోసము స్వార్థత్యాగము చేసి అఖండసేవ చేసినాడని సంతాప తీర్మానము చేసినారు. మున్సిపల్ ఆఫీసులున్నూ పాఠశాలలున్నూ ఆయన జ్ఞాపకార్థము మూసివేయవలసిందనిన్నీ తీర్మానము చేసినారు. అందువల్ల ఈరోజున పాఠశాలలు మూసివేసినారు.

బెంగుళూరుసిటిమున్సిపల్ కౌన్సిల్

బెంగుళూరు, ఆగస్టు 25: బెంగుళూరు సిటి మున్సిపల్ కౌన్సిల్‌వారు ఈసాయంత్రము సమావేశములో సుభాషచంద్రబోసు మరణానికి సంతాపము తెలియజేస్తూ తీర్మానము చేసినారు. బోసు జ్ఞాపకార్థము సభవారు తక్కిన కార్యక్రమాన్ని ఎత్తుకోకుండా సభను వాయిదా వేసినారు.

బొంబాయిలో హర్తాళం

బొంబాయి, ఆగస్టు 25: సుభాషచంద్రబోసు మరణ స్మరణార్థముగా ఈనాడు బొంబాయివారు నిశ్చయించినారు.

చాలా దుకాణములు మూసివేసినారు. కొటన్ ఎక్స్ఛేంజి-బులియన్ మార్కెటు స్టాక్ మార్కెటు ఈ రోజున వ్యాపారము చేయకుండా మూసివేసినారు. యాంత్రికపైగా మిల్లులు పనిచేయడము ఈ రోజున మానివేసినవి. తక్కిన మిల్లులలో ఉదయము ముహూర్త పనిఅయిపోగానే కార్మికులందరున్నూ బయటికి వచ్చివేసినారు. పాఠశాలల విద్యార్థులున్నూ కళాశాలల విద్యార్థులున్నూ పాఠశాలలున్నూ కళాశాలలకున్నూ పోవడము మానివేసినారు. అనేక సౌధాలమీద త్రివర్ణ పతాకమును వాల్చినారు.

బొంబాయి రాష్ట్రీయ కాంగ్రెసు కమిటివారి యాజమాన్యముకింద సాయంకాలము సుభాషచంద్రబోసు స్మారకసభ జరిగింది. నానిక్ దాసు మాస్టరు అధ్యక్షత వహించినాడు. ఆయన ఈ విధముగా ప్రసంగించినాడు.

"ఒక మహావీరుడి మరణానికి చింతించడానికి సమావేశము అయినాము. ఫలప్రదమయిన ఉద్యోగానికి స్వస్తిచెప్పి సుభాషచంద్రబోసు జాతీయోద్యమములో చేరినాడు. బ్రిటిషు సామ్రాజ్యము ఉన్నంత కాలము నూన భారతదేశానికి స్వాతంత్ర్యము దేవదని విశ్వసించినాడు. ఆయన పోయినాన్నవార్తవిని యావద్భారతదేశమూ విలపిస్తున్నది. ఏలక్ష్యముకోసము ఆయన సర్వస్వమూ త్యజించినాడో ఆలక్ష్యము విజృంభిస్తుందని విశ్వసిస్తున్నాను. ఆయన త్యాగపద్ధతిని ప్రజలు అనుసరిస్తారని నమ్ముతున్నాను."

బర్వాన్

బర్వాన్, ఆగస్టు 25: సుభాషచంద్రబోసు నిర్యాణానికి ఈరోజున బర్వాన్ వర్తకులు దుకాణములు మూసివేసి సంతాపము చేసినారు. వర్తక సంఘము వారు సంతాప తీర్మానము చేసినారు. సాయంత్రము ఊరేగింపు జరిగింది. టవున్ హాలులో సభ జరిగింది. సంతాప తీర్మానము చేసినారు.

నాగపూరు

నాగపూరు, ఆగస్టు 25: సుభాషచంద్రబోసు మరణానికి దుఃఖసూచకముగా నాగపూర్ బజారులో కొన్ని దుకాణములు మూసివేసి పాక్షిక హర్తాళు చేసినారు. కొన్ని విద్యాలయాలను మూసివేసినారు.

"నమ్ముతున్నారు"

పూనావర్గాల వైఖరి

(ఆంధ్రపత్రిక విలేఖరి)

పూనా, ఆగస్టు 25: సుభాషచంద్రబోసు దేశభక్తినీ, త్యాగాన్నీ ప్రశంసిస్తూ సర్దార్ పటేల్ ఏ అభిప్రాయాలను ప్రకటించాడో, మహాత్ముడు కూడా సరిగా అవే భావాలను ప్రకటిస్తున్నాడు. త్రిపురి సమావేశానంతరం సుభాషబోసు కాంగ్రెసుమంచి తొలగిపోవడం జరిగింది. అతడు ఆనాడు ఆ విధంగా విడిపోవడానికి కారణభూతులు సర్దార్ పటేల్ వర్గమేనని చెప్పుకుంటారు.

విఠల్‌భాయ్ పటేల్ వీలునామా విషయంలో సర్దార్ పటేల్‌కూ, సుభాష్ బోసుకు బొంబాయి హైకోర్టులో వ్యాజ్యం నడిచింది. బోసు ఓడిపోయినాడు.

బోసు మరణించాడని వార్తరాగానే నిన్న కొంతమంది నమ్మలేదుగాని, ఇవ్వాళ ఇక్కడ అందరిలోనూ విచారం కానిపిస్తున్నది. వార్త నిజమే కావచ్చునన్న భావం ద్యోతకమవుతున్నది. బోస్ రహస్య ప్రవర్తనకు వీలుగా ఇంతగాథను సృష్టించిరేమోనని శంకిస్తున్నారు.

నిజమేనా?

లండనువారి ఆశంక

లండను, ఆగస్టు 26: సుభాషచంద్రబోసు మరణవార్తను లండన్ జైపోలు వారు ఆశంకిస్తున్నారు.

రెండు సంవత్సరాల కిందట జపాను వార్తాసంఘంవారు యిటువంటి వార్తనే సుభాషబోసునుగురించి ప్రకటించారు. ఆ వార్త పల్లడించిన తెనువాళ బోసు తీవ్రముగా పనిచేసినాడు. జపానువారు ప్రకటించిన వర్తమానము నమ్మదగినదిగా లేదనిన్నీ కష్టాలను ఎరుకకొనకుండా తప్పించుకొని పారిపోవడానికి వేసిన పుకారు ఏమోనని ఇక్కడ అనుకొంటున్నారు. అని స్టోర్ వార్తాసంఘమువారు తెలియజేస్తున్నారు.

అక్రమణ సన్నాహాలు

1 వ పేజీ తరువాయి

మెల్బోర్న్ రేడియో ఈవిధంగా ప్రకటించింది: "జపాను చక్రవర్తి పంపినలొంగుబాటు ఉత్తర్వును బర్మాలోని సిట్టాంగ్ ప్రాంతసేనాని, బోర్నియోలోని సేనాని తప్ప మిగతా రంగాల శత్రుసేనానులందరూ అర్థం చేసుకున్నారు. బోర్నియో, సిట్టాంగ్ రంగాలతో ఉత్తర ప్రత్యుత్తర సౌకర్యాలు తెగిపోయినవి.

మిల్లీ అట్టాల్ దీవిలోని శత్రుసేనలు ఆగస్టు 22 వ తేదిన లొంగిపోయినవని నిమిట్జ్ ప్రకటన. సోలమన్ దీవులలోనూ, న్యూగినీదీవిలోనూ వున్న జపాన్ సేనలు కొల్పులు విరమించినవని మెల్బోర్న్ రేడియో ప్రకటన.

జపాన్ సంధిమాతలు ఈ ఆదివారం నాటికి బర్మాకు వస్తారు. మంగళవారంలోపుగా బర్మారంగంలో జపాన్ సేనల యుద్ధవిరమణ పత్రాలపై సంతకాలు పూర్తికావచ్చు. జపానుసేనానిలెఫ్టినెంట్ జనరల్ కుమాటా కారులో గవర్నరు భవనానికి వెళ్లుతాడు. అక్కడ సంధిసమాలోచనలు జరుగుతాయి. లార్డు లూయిస్ మౌంట్‌బాటెన్ ఈసమావేశానికి హాజరుకాడు. గవర్నరుభవనంలోనే మరొక గదిలో మౌంట్‌బాటెన్ మకాం వేసి వుంటాడు.

దక్షిణ సఖాలిన్ దీవిలో జపానుసేన లొంగిపోయినప్పటికీ ఉపయోగించే ప్రతి వస్తువునూ జపానువారు స్వదేశం చేర్చుకోడానికి ప్రయత్నించారు; గ్రామాలను భస్మంచేశారు. పంటలను ధ్వంసంచేశారు. రస్తాలమీద మందుగుండు గుళలు మాటుపెట్టారు; రాయిటర్ విలేఖరి ఎరిక్‌కొంటన్ ఈవిషయాన్ని తెలియజేస్తున్నాడు.

నాంకింగ్‌లో ప్రవేశం

చైనాలో ప్రభుత్వసేనలు యాంగ్‌ట్సీ నదినిదాటి నాంకింగ్‌లో ప్రవేశించినవి. యుద్ధానికిపూర్వం ఇది చైనారాజధాని. జపానువారిలో లొంగుబాటు పత్రాలపై నాంకింగ్‌లోనే సంతకాలు జరుగుతవి.

నుంయారియాలో రష్యన్ సేనల ఫుల్గోగమనం ఇప్పటికీ సాగుతునే వున్నది. ట్రాన్స్‌బైకాల్ రంగంలో లిన్నాన్ అనే పట్టణం రష్యనులవశమైంది. దక్షిణ సఖాలిన్‌లో రష్యనులు ఓటియా, టొయొహారా, ఆటోమన్ పట్టణాలను పట్టుకున్నవి.

డచ్చి ఇండీస్ దీవులు

డచ్చి ఈస్టు ఇండీస్ దీవుల ఆక్రమణ విషయమై ఆడీపులు గవర్నర్ జనరల్ డాక్టర్ హ్యూబర్టస్ వాన్ మూక్ లార్డు లూయిస్ మౌంట్‌బాటెన్‌తో సంప్రతిస్తాడు. డా॥ వాన్ మూక్ వచ్చే వారాంతాన కాండీకి ప్రయాణమై వెళ్లుతాడు.

చైనాలో పాంఘీ పశ్చిమమండలంలో కూడా చైనాసేనలు ప్రవేశించినవి. హునాన్ రాష్ట్రంలోని ప్రధాన పట్టణాలలో ఒకటైన లాయాంగ్‌లోకూడా చైనాసేనలు ప్రవేశించినవి. కియాంగ్సీ రాజధాని నాంచాంగ్ పరిసరాలలోకూడా చేరినవి. హాంకోకు 85 మైళ్లు దూరంగా వున్న షుయాంగ్, షుయాంగ్‌కు 30 మైళ్లు ఆగ్నేయంగావున్న లీన్సూ (కియాంగ్సూ రాష్ట్రంలోవి) కమ్యూనిస్టు సేనలవశమైనట్లు ఏనాన్ రేడియో ప్రకటన.

వందకుపైగా నౌకలు

వివిధ తరగతులకు చెందిన మిత్రనౌకలు 100 కుపైగా టోకియో అఖాతంలో ప్రవేశించగలవని రాయిటర్ ప్రత్యేక విలేఖరి హాలెన్స్ వ్రాస్తున్నాడు.

రష్యన్ ప్రతినిధులు

జపాను లొంగుబాటుతంతులో పాల్గొనడానికి 16 మంది రష్యన్ ప్రతినిధులు విమానంలో 25 వ తేదీ ఉదయం మనిలానగరానికి చేరారు. ఈరష్యన్ ప్రతినిధుల నాయకుడు క్రానికొలనిచ్ జెర్వియాంతో. ఇతడు మెక్ ఆర్థర్‌తో సమాలోచన జరుపుతాడు.

చక్రవర్తి ఆత్మహత్య

జపాన్ చక్రవర్తి హిరోహిటో కూడా ఆత్మహత్యచేసుకున్నాడని నేవనల్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ ఒక వార్తను ప్రసారంచేసింది. కాని ఈవార్త విశ్వసనీయవర్గాల ద్వారా రాలేదనీ, గృవపడలేదనీకూడా ప్రకటించింది.

తాత్కాలిక వైస్రాయి

కాల్విల్లీ పదవీ స్వీకారం

న్యూఢిల్లీ, ఆగస్టు 25: సర్ జాన్ కాల్విల్లిని వైస్రాయిగా చేసిన సందర్భములో వైస్రాయి భవనములో వైస్ మిత్రికాంధినాలు ఉరోజూంత్రి జరిగినవి. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులసమక్షములో చీఫ్ జస్టిస్ అన్వర్యాన వైస్రాయి ప్రమాణముచేసినాడు.

తప్పించుకొని పారిపోవడానికి వేసిన పుకారు ఏమోనని ఇక్కడ అనుకొంటున్నారు. అని స్టోర్ వార్తాసంఘమువారు తెలియజేస్తున్నారు.

ఆచార్య నరేంద్రదేవుగారి హెచ్చరిక

శాంతి స్థిరపడే సూచనలు లేవు

కనుక జాతీయోద్యమాన్ని దృఢపరచండి

మదరాసు, ఆగస్టు 26: "విద్యార్థులు వైర్యోత్సాహములు గలవారు. వారికి సరియైన మార్గం చూపి, జ్ఞానం కలిగించి, స్వాతంత్ర్యోద్యమమునందు తోడ్పడునట్లు చేయవలసిన పూచీ విద్యార్థులపై గలదు." అని శ్రీ ఆచార్య నరేంద్రదేవుగారు నేడుదయం గోఖలేహాలులో జరిగిన ఇండియను స్టూడెంట్సు కాంగ్రెసు బహిరంగ సభయందు నేటి కర్తవ్యముగూర్చి ఉపన్యసించుచు తెలిపిరి. బి. దూతికరుగారు అధ్యక్షతవహించిరి. కొన్ని వేలమంది విద్యార్థులు విద్యార్థినులు సభకు హాజరయిరి. ముందుగ శ్రీ॥ శ్రీ॥ సుభాషచంద్రబోసుగారి గౌరవార్థం రెండు నిముసాలు సభవారంతా నిశ్శబ్దంగా నుండిరి. ఆచార్య నరేంద్రదేవుగారికి స్వాగత మొసంగిన పిమ్మట వారుపన్యసించుచు, ముందుగ శ్రీ సుభాషబోసుగారి దేశాభిమానమును కొనియాడిరి.

విద్యార్థులతోనే తాను తన జీవితంలో యెక్కువ భాగం గడపితిననియు, విద్యార్థులు వైర్యస్థయిర్యములు, పట్టుదల కార్యదక్షత, సాహసములు కలవారు కనుక సాధారణ మానవులను ఉద్ధరించే కార్యములందు, వారిని స్వాతంత్ర్యోద్యమమునందు తోడ్పడుటకు తగినవారిగ చేయుటకును విద్యార్థులే కృషి చేయగలరనియు తెలిపిరి.

ప్రపంచమంతటిని యెదుర్కొన్నది ఇండియా సమస్యయేయని వెంటనివిల్కి వ్రాసెను. ఆసమస్య యెట్లు పరిష్కరింపబడును. యుద్ధం కుగిసింది. కాని మిత్రమండలివారు సామ్రాజ్యకాంక్ష వదలేటట్లు లేదు. సాంఘ్రాంసిస్కోలో యేదో శాంతి విధానం నిర్ణయించిరి. కాని అది అమలు జరిగే సూచనలసుపడవు. రష్యా పంథా బ్రిటను అమెరికాలకు సరిపడదు. అమెరికా ప్రత్యేక విదేశవిధానం అమలు జరుపదలచుచున్నది. ఇండియా, తూర్పు మార్కెటులను విడచుటకు ఇంగ్లాండు ఇష్టపడదు. వాటికొరకు సామ్రాజ్యం వదలుకోదు. హాంకాంగును చీనావారికి యివ్వమన్నారు. నాకామార్గాల అధికారానికి, వైనికప్రయోజనాలకు దానిని ఉంచుకోవలచిరి. ఇంకను ప్రాంత పద్ధతులు, ప్రాంతసామ్రాజ్యాధికార భావాలు విడువపడుట, ప్రజాపాలనాధికార ప్రతిష్ట కొరకు జరిగిందనబడే యీయుద్ధం విఫలమయినట్లే. ముందు రెండువత్సరాలు చాల గడ్డయినవి. ఇకముందు తెల్లవారి ధర్మకర్తృత్వం మనపైనుండితీరాలనే వాదమునం అంగీకరించలేము. కనుక దేశాభిమానం పీడక, అంతర్జాతీయ దృక్పథం కలిగి, ముందురానున్న స్వాతంత్ర్యోద్యమానికిసిద్ధపడవలెను. అందుకైఐకమత్యం కలిగియుండాలి. స్వాతంత్ర్యం లేక పోబట్టే, వివిధ పార్టీలు తమ ప్రత్యేక సిద్ధాంతాలకు ప్రాముఖ్యత నిచ్చి పోట్లాడుచున్నవి. అదియే విద్యార్థుల సంస్థలందు గూడ ప్రతిఫలించుచున్నది. స్వాతంత్ర్యం వచ్చినచో అన్ని విభేదాలు తొలగును. సాంఘిక సమస్య పరిష్కరింప జాలకపోయినంత మాత్రమున స్వాతంత్ర్యానికి అనర్హులమగరాదు. స్వాతంత్ర్యోద్యమమునందు ఒకసారి విఫలులమయినంత మాత్రాన నిరుత్సాహం చెందరాదు. మనకును ఆసియాఖండాలలో యితర మిత్రదేశాలు గలవు. చీనా మున్నగు దేశాలతో మనకు అన్యోన్యత గలదు. స్వాతంత్ర్యము బడయవలసియున్న, మరికొన్ని ప్రాచ్య దేశాలు గలవు. ఇదివరకు వివిధ దేశాలందు స్వాతంత్ర్యోద్యమములు యుద్ధాలు ముగిసినవాళ్లే ప్రారంభమయినవి. గత యుద్ధానంతరం ఇండియాలో సహాయనిరాకరణోద్యమం ప్రారంభమయింది. 1906 లో రష్యను జాపాను ఓడించినపుడు ప్రాచ్యదేశాలలో స్వాతంత్ర్యేచ్ఛ ప్రబలింది. గత పాతికేండ్లలో మన జాతీయోద్యమము కీర్తివంతముగ నెగ్గినది. కనుక పూర్తి విజయం బడయువరకును, మీరంతా ప్రత్యేక సంఘ, ప్రత్యేకపార్టీ అభిమానాలు నెమకలెట్టి, యావద్భారత జాతీయోద్యమమునకే ప్రాధాన్యత నిచ్చి, ప్రజలలో అజ్ఞానం తొలగించి, ఆ ఉద్యమం విజయవంతమగుటకు తోడ్పడవలెను." అని సరోంద్రదేవుగారు హెచ్చరించిరి.

ఇండియను సేవకులు ఆర్మీని వీడనీంచినచో ఇండియా, ఇంగ్లాండు స్వాధీనతకు భంగం కలుగును. కనుక జాన్ని మర్యాదగా చూడవలెనని ప్రభుత్వంవారిని కోరుచు సభలో తీర్మానించబడెను. కార్యదర్శి సందేశము చదివినంటుతో, సభ ముగిసెను.

ఆచార్య నరేంద్రదేవుగారు 27 తేదీ సాయంకాలం 6-30 గం. గోఖలేహాలులో ఉపన్యసింతురు. పి. ఎస్. కుప్పుస్వామి మచిలీపట్నంగారు అధ్యక్షత వహింతురు.

నెహ్రూ ఉపన్యాసం

(1 వ పేజీ తరువాయి)

దేశంలో ఈసారి జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ అఖండ విజయం సంపాయిస్తుందనీ, తాను నైరులోంచి బయటపడినదిలాగా యకు చూస్తున్న పరిస్థితులనుబట్టి దేశమంతా కాంగ్రెసుకు అనుకూలంగా ఉన్నట్లు స్పష్టమవుతోందనీ, కాంగ్రెస్ ఈ సారి స్వయంగా సాధ్యమైనన్ని స్థానాలకు పోటీచేయాలనీ, కాంగ్రెస్ కార్యక్రమం, సందేశం పూరూరా, వాడవాడా తెలియాలనీ పండిత నెహ్రూ ఇవ్వాళ లాహోర్‌లో జరిగిన పంజాబ్ ఆలిండియా కాంగ్రెస్ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ అన్నాడు.

ఈపార్టీ సమావేశమై ఇప్పటికి మూడేళ్ళన్నర అయింది. నెహ్రూ ఈసమావేశంలో ముప్పావుగంటసేపు ఉపన్యసించాడు.

బాబూ సుభాషచంద్రబోస్ మరణానికి సంతాపం తెలుపుతూనూ, దేశంలో భా. ర. చట్టం పరిపాలనా, ఆర్డినెన్సుల పరిపాలనా పోవాలనీ, రాజకీయ ఖైదీలందరినీ విడుదల చేయాలనీ, ఖాన్ అబ్దుల్ గఫూర్ ఖాన్ అరెస్టు ఉదంతం విషయమై అసధికారులచే నిష్పాక్షిక విచారణ జరిపించాలనీ సమావేశంలో తీర్మానించారు.

వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ తన సర్వబలం యావత్తూ ఉపయోగించి పోటీ చేస్తుందనీ, కమ్యూనిస్టులను కాంగ్రెస్‌లోకి రానివ్వడమా రానివ్వకపోవడమా అన్నది బొంబాయిలో ఇక మూడువారాలలో జరగనున్న కార్యవర్గ సమావేశంలో నిర్ణయమౌతుందనీ, ఈలోగా వారిని కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గాలలోకి తీసుకోవచ్చుననే తన అభిప్రాయమనీ, కాంగ్రెసు కార్యక్రమాన్ని అక్షరాలా అనుసరించే కాంగ్రెసువా, లేదైనా సరే కార్యనిర్వాహక వర్గాలలో ఉండవచ్చునని పండిత నెహ్రూ పంజాబు కాంగ్రెస్ సేవకులసభలో ఉపన్యసిస్తూ అన్నాడు. సభకు పంజాబు వివిధ ప్రాంతాలనుండి 2 వేల మంది హాజరైనారు. కొన్ని వందలమంది స్త్రీలుకూడా హాజరైనారు.

ప్రజలు అభివృద్ధి నిరోధక సంస్థలను నెలివేయాలనీ, హిందూమహాసభ, ముస్లిం లీగు మొదలైనవి కాంగ్రెస్‌కు ప్రతికూలమైనవైనా వ్యవస్థా నిర్మాణంలో కాంగ్రెసునే అనుకరించాయనీ, ఏతే ప్రమాదగుయిస్తం, బాధాసహితమూ, క్రియాప్రధానమూ అ

పరిశుభ్రమైన కుప్పెలతో చేయబడి ప్రశస్తమైన ఆంకర్ గ్రిప్‌తో బంధించబడినది. ఆర్యన్ టూత్ బ్రష్ దీర్ఘకాలము మనుగడ నొసగు మన్నగలదు.

ఆర్యన్
టూత్ బ్రష్

పోర్ పెర్లింగ్ ఏజంట్సు.
కలాపి స్టోర్సు,
స్వదేశీకూర్కెటు, బొంబాయి 2 ATB. 2.

అంధ్రహోమోపతీ మెడికల్ కాలేజీ
కాకినాడ.

సెప్టెంబరు 14-వ తేదీని తెరువబడును. విద్య తెలుగున, ఇంగ్లీషున కూడ నేర్పబడును. ప్రాస్పెక్టసుకు అణన్నర స్టాంపుకో ప్రిన్సిపాలు డా॥ లంకా రామారావుకు వ్రాయుడు.

మేము రు. 1,000 సవాలుచేస్తాము
ఒక అద్భుత సృష్టి
WE CHALLENGE Rs 1,000
A WONDERFUL INVENTION
MAGIC RING

మా ఉంగరం మాజికు. మెస్మరిజం పవరు సహాయంతో తయారుచేయబడింది. ఇది ఇంద్రజాలంలాగా పనిచేస్తుంది. ఈ ఉంగరం పెట్టుకున్నవా, రెవరైనాసరే ఆతను తలచుకున్నది ఎంతకష్టమైనదైనాసరే, చేలికి చిక్కనిదైనాసరే, నెరవేరుతుంది. ఇది మిమ్మల్ని ఎట్టిజబ్బులనుండైనాసరే ఏవిధమయిన ప్రమాదాలనుంచైనాసరే రక్షిస్తుంది. దుష్టగ్రహదోషమంటదు. మీరు ప్రేమ విషయములోను, వ్యవహారాలలోను, ఉద్యోగంలో జయం పొందుతారు. కావలసినంత డబ్బుసంపాదిస్తారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఈఉంగరం మీకు అంగరక్షగా పనిచేస్తుంది. ఒకమాటు ఉపయోగించి దీని అద్భుతఫలితాలు తెలిసిరాత్రే కనిపెట్టండి. ఖరీదు రు. 1-15-0, 3 రు 5 లు. 12 డర రు. 18 మాత్రమే. ప్యాకింగు, పోస్టేజికి రు 0-13-0 లు అధికం. 2 (2-102)
పనిచేయలేదని బుజువైతే ఖరీదు వాపసుచేస్తాం.
MOHINI BHANDAR, P.B. 233, LAHORE

పొడుగుగా
పెరుగుటకు

16 రోజులలో 1 మొదలు 4 అం॥లవరకు పెరుగవచ్చును. గ్యారంటీ ఇవ్వబడును. మీరు పొట్టిగావున్నారండి, మీశరీరంలో 200 పెరుగుడుగ్రంథులు పనిచేయడంలేదని తాత్పర్యము. టాల్సుపైన్ శాస్త్రీయప్రక్రియ. ఈ గ్రంథులను త్రిప్పడానికి 16 రోజులలో మీ యెత్తును పొడిగించును.
టాల్సుపైన్ బిళ్లలు ఇంగ్లండులో ఒక గొప్ప లేబరేటరీలో తయారుచేయబడినవి. ఆ విధానము వైద్యులందరు తెలిసికోవచ్చును. రోజుకు 2 బిళ్లలు వంతున 16 రోజులు తినికొనుడు. అంగరాలు అంగరాలుగా నీమెత్తు హెచ్చుతున్నట్లు గమనింపగలరు. అనేకమంది యీ గ్రంథం ఆహారముచేత దేర్పడిన పరిణతులను ఆశ్చర్యపడ్డారు.
టాల్సుపైన్ గ్రంథుల ఆహారపు ప్రతి ప్యాకెటుతో గ్యారంటీ పంపబడును.
ఇతర అనుకరణాలు తినికోవద్దు. టాల్సుపైన్ Talspine పేరు చూచి తీసికొనుడు.
ఖరీదు ప్యాకెటు రు. 5-8 పోస్టేజి ప్యాకింగు రు. 1/- అధికము.
రోజూ ఎక్కువ ఆర్డర్లతోపాటు అయాచితమైన అనేక యోగ్యతాపత్రాలు వస్తున్నవి.

MADE IN ENGLAND
TALSPINE
GLAND FOOD TABLETS
NAS.

డిస్ట్రిబ్యూటర్లు:
ది బ్రిటిష్ ట్రేడింగ్ కంపెనీ,
నవాబ్ బిల్డింగు, తాజుల్ జస్ అండ్ సన్సు లిమిటెడ్ యెదుట
Dept-(A-M.)327, హారన్‌బీరోడు, బొంబాయి

ఆంధ్రదేశ పత్రికా సంపాదకుల సభ

ఖాసా సుబ్బారావుగారి అధ్యక్షతను సమావేశం

బెజవాడ, ఆగస్టు 25: ఆంధ్రరాష్ట్ర పత్రికా సంపాదకుల మూడవ మహాసభ స్థానిక దివ్యజ్ఞాన సమాజం భవనములో ఖాసా సుబ్బారావుగారి అధ్యక్షతను ప్రారంభమైంది. వివిధ పత్రికల సంపాదకులు చాలామంది సభకు వచ్చినారు.

ఆహ్వాన సంఘం అధ్యక్షులు కృషీవల పత్రికా సంపాదకులు కె. వేమారెడ్డి గారూ కార్యదర్శి చిలకమర్తి సత్యనారాయణాచారిగారూ ప్రతినిధులకు స్వాగతం ఇచ్చినారు.

ఖాసా సుబ్బారావుగారు పత్రికా నిర్వహణము, పత్రికారచయితల కష్టనిష్ఠురములనూ వివరించి, పత్రికా సంపాదకులే పత్రికా యజమానులుగా ఉండటం మంచిదనీ లేకున్న వార్తాప్రచురణ అభిప్రాయములో వీరికి సంపూర్ణ స్వాతంత్ర్యం ఉండవలెననీ సూచించినారు.

ప్రముఖ ఆంగ్లపత్రికా సంపాదకుల జీవిత విశేషముల తెల్పుచూ మాంచెస్టర్ గార్డియన్ పత్రిక సంపాదకులుగా ఉండిన సి. పి. స్కాట్ పత్రికాసంపాదకుల స్వేచ్ఛకొరకు చేసిన పోరాటమును, అందువారు పొందిన విజయమును వివరించిరి. బ్రిటిషుపత్రికలు ఎంతో సమర్థతతో నడపబడుచూ, ఉన్నవనీ, ఆవిధంగా తయారవుతూ ఉన్న పత్రిక ఒకటిన్నీ ఇక్కడ తయారుకావడం లేదనిన్నీ చెప్పుకూ అందుకుగల కారణాలను నివేదించినారు.

పత్రికా రచయితలు అందరూ గమనించవలసినవి రెండు ప్రధానసూత్రములున్నవంటూ ఇలా చెప్పినారు.

"మీకు వ్యక్తిగతంగా దురభిప్రాయం గాని ద్వేషంగాని అసహ్యభావంగాని ఉన్న వ్యక్తిని ఎన్నడూ నెడ్డగా విమర్శించవద్దు. ఆయనలో ఉన్న మంచిని చూపటానికే ప్రయత్నంచేయండి. ద్వేషం, రుద్రభావం పూర్తిగా తొలగితే గాని, విమర్శించే అర్హత కలగదు.

"మీకు స్వయంగా అభిమానం ఉన్నవారి నెవ్వర్నీ పొగడవద్దు. మీవిమర్శనాశక్తిని వినియోగించండి."

పత్రికారచయితల ఆర్థిక స్థితినిగురించి ముచ్చటిస్తూ ఈ శతాబ్దారంభంలో బ్రిటన్‌లో పరిస్థితి చాలా దుర్భరంగా ఉండినదనిన్నీ 1907లో "నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్" అనే సంఘం ఏర్పడిందనీ రచయితల ఆర్థికస్థితిని బాగుచేయడానికది ఎంతగానో ఉపకరించిందనీ మొదట పత్రికాయజమానులు ఈ సంఘమును గుర్తించకపోయినా తరువాత ఈ సంఘమును గుర్తించి దీని ఉపయోగమును గ్రహించినారనీ, అదేపద్ధతులమీద భారతదేశంలోనూ పత్రికా రచయితల సంఘం ఏర్పడవలెనని సుబ్బారావుగారు సూచించినారు.

పత్రికల విగ్రహులు, భాగ్యతలు, పత్రికా నిర్వహణంలో యజమానులబోక్యం వీటిని గురించి దీర్ఘంగా ప్రస్తావించినారు.

ప్రదర్శనం

వార్తాపత్రికల ప్రదర్శనమును కృష్ణాపత్రికా సంపాదకులు కౌటూరి వెంకటేశ్వరరావుగారు ప్రారంభించిరి. గోష్ఠి సంపాదకులు నుమ్మకిదల వెంకటసుబ్బారావుగారు అధ్యక్షతవహించినారు. ఆంధ్రవాణి సంపాదకులు దినవల్లి శివరావుగారు ఈ ప్రదర్శనమును ఏర్పాటుచేసినారు. 'యువకులు' సంపాదకులు బండి యుచ్చయ్యగారు సభికులకు స్వాగతం ఇచ్చినారు.

కళావంతుల యువసంఘం

తెనాలి, ఆగస్టు 20: పట్టణ కళావంతుల యువజనసంఘ కార్యాలయ ప్రారంభోత్సవమును మెహమ్మద్ ఇస్మాయిల్ సాహెబుగారి అధ్యక్షతన నన్నపనేని వెంకట్రావుగారు సాలిపేటలోని కోగంటి పున్నయ్యగారి మేడలో జరిపారు. సంటూరు నాగభూషణం, మంతెన వెంకటరాజు, యేలేశ్వరపు బసవాచార్యులు, దాసరి వెంకటసుబ్బయ్య, రాబి నరసింహారావు మున్నగువారు ఉపన్యసించారు.

110 సం॥ల వృద్ధురాలి మృతి

కృష్ణాజిల్లా వసంతవాడ గ్రామంలో నూటపది సంవత్సరముల వృద్ధురాలు 18 న స్వగృహంలో కాలధర్మం చెందినది. ఈమె మునిమనుమలను చూచిన ముదుసలి. ఈమె కుమారుడు పరిశే సుబ్బారావుగారు పశ్చిమ గోదావరి కాంగ్రెసు సేవకులలో ప్రసిద్ధులు.

ఇద్దరి చావు

తెనాలి, ఆగస్టు 20: భావనాబుడి దేవాలయం స్థలంలోని రాబోయే అగ్రిలకు గానుగులు అమర్చుకూ ఉండగా మీద పడ్డగా గాలా కూలిపోయి వెంటనే ఇద్దరు మరణించారు. నలుగురు కూలీలకు బలమైన దెబ్బలు తగిలినవి.

'ఆధునిక చరిత్ర' అనరాదు!

కూర్మా వేణుగోపాలస్వామి గారి వివరణ

ఏలూరు, ఆగస్టు 21: "ఆధునిక చరిత్ర అనేపదం విరోధాభాస. ఆధునిక చరిత్ర చరిత్రకాదు, రాజకీయాలు. కనుక ఆధునిక విషయాలను చరిత్రగా భావించి వాటిని బట్టి సిద్ధాంతీకరించడం పొరబాటు చాలా కాలం తర్వాత చూస్తేనే చరిత్ర సరిగా కనిపిస్తుం" దని ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రారు కూర్మా వేణుగోపాల స్వామిగారు నేడు ఆర్. వి. రామారావుగారి అధ్యక్షతన జరిగిన సభలో సి. ఆర్. రెడ్డి మ్యునిసిపల్ కాలేజి చారిత్రిక సంఘ ప్రారంభోత్సవం చేస్తూ చరిత్రను గురించి ఉపన్యసించారు. అల్పవిందు అనంతరము చారిత్రిక సంఘాధ్యక్షుడు వి. లక్ష్మీనారాయణగారు స్వాగత మన్నారు.

వేణుగోపాలస్వామిగారు ఉపన్యాస క్రమంలో రాజకీయాలకూ చరిత్రకూ గల పొందిక వివరించారు. రాజకీయాల ప్రమేయం లేని చరిత్ర నిష్ఫలము, చరిత్ర నాశ్రయించని రాజకీయాలు మూలంలేని వృక్షమనీ చెప్పారు.

వందన వాచకంతో సభ ముగిసినది.

స్వర్గీయ లింగమూర్తి స్మారక సభ

చిత్రపటావిష్కరణ

అనకాపల్లి, ఆగస్టు 16: శ్రీ కోరుకొండ లింగమూర్తి వర్ధంతి సభ డాక్టరు పాలకోడేటి నరసమూర్తిగారి అధ్యక్షతన నిన్న సాయంత్రం 5-30 లకు గాంధీ ఆశ్రమంలో వైభవంగా జరిగినది. కీర్తిశేషులు లింగమూర్తిగారు కాంగ్రెసు నాయకులు, సంఘ సంస్కర్త, శారదా గ్రంథాలయ స్థాపకులు, గాంధీ ఆశ్రమ భవన దాతలు, హరిజన సేవకులు, వర్తకసంఘ స్థాపకులు, ప్రసూతి ఆస్పత్రి స్థాపకుల ముఖ్యులు. ఇట్టి వీరిని కోల్పోయిన అనకాపల్లి దుస్థితిని వర్ణిస్తూ డాక్టరు గుళ్ళపల్లి నారాయణమూర్తిగారు తాము రచించిన పద్యాలను సభలో చదివారు.

గొప్ప ఉత్సవంతో లింగమూర్తిగారి చిత్రపటాన్ని ఊరేగించి సభాస్థలానికి జేరారు. అనేకవేలమంది పురజనులు సభకు వచ్చారు.

సభాధ్యక్షుడు నరసమూర్తిగారు తమ జ్ఞాపకాలు తెలుపుతూ లింగమూర్తిగారు బాల్యంనుంచీ చేసిన మంచి పనులను వారి మంచి గుణాలను వివరించారు.

లింగమూర్తిగారు ప్రారంభదశలో వైశ్య సేవాసదనానికి, గౌతమీ గ్రంథాలయానికి చేసిన సేవను, ఇతర కార్యాలను విద్వాన్ శ్రీమతి బత్తుల కామాక్షమ్మగారు వారి చిత్రపటావిష్కరణ చేస్తూ ముచ్చటించారు.

రాజమండ్రి వర్తక ప్రముఖుడు దంగేటి నారాయణస్వామిగారు మాట్లాడుతూ గౌతమీ గ్రంథాలయంలో సామాన్యుడుగ ఉన్న తన్న లింగమూర్తి ఏవిధంగ పైకితెచ్చినదీ కృతజ్ఞతతో తెలిపారు.

జొన్నలగడ్డ సత్యనారాయణ మూర్తిగారు దీర్ఘోపన్యాస క్రమంలో సమకాలీన పాధ్యాయులుగ తమకుగల సాహచర్యం తెలిపి ఇట్టిమహనీయుడు వంగమహారాష్ట్ర దేశాలలో అవతరిస్తే ప్రపంచ ప్రఖ్యాతి పొందేవారు, ఆంగ్లుల దురదృష్ట వశాన వారిచరిత్ర ప్రఖ్యాతం కాకపోయిన దన్నారు.

బరంపురం వర్తకప్రముఖుడు ఇమ్మడిశెట్టి రామమూర్తిగారు ఉపన్యసిస్తూ విపినచంద్ర పాలుగారి ఉద్యమంనాడు లింగమూర్తిగారు చూపిన ధైర్యము, ఏడాది అంతవలన విద్యాభ్యాసంలో పొందిన ఇక్కట్లు తెలిపారు.

మల్లిమడుగుల జగన్నాథరావుగారు లింగమూర్తిగారి జాతీయోద్యమాభిమానమును ప్రశంసిస్తూ వారు సోదరుని, కుమారుని ఎలా ప్రోత్సహించినదీ తెలిపారు. ఇట్టి త్యాగశీలుని కోల్పోవుట విశాఖజిల్లావాసుల దురదృష్టమన్నారు.

లింగమూర్తిగారి స్మారకధర్మకార్యాలకు స్థానికవర్తక ప్రముఖులు సుమారు రు 17 వేలు విరాళమిచ్చినందుకు ప్రశంసిస్తూ గ్రంథి కన్నయ్య పంతులుగారు స్మారకసంఘంవారి నివేదికచదివి, ఇంకను వారిసేవ అనేక ధర్మకార్యాలు జరిపించవలసినదిగ పురజనులకు విన్నవించారు.

చింతామణిభట్ట పద్మావతిగారు లింగమూర్తిగారిని కీర్తించేగీతాలు పాడారు. బోను రాములుగారు కీర్తిశేషులు లోటుకు విచారిస్తూ కంట తడిపెట్టారు. స్థానిక ప్రముఖులు చక్కాఅక్కారావు, అయ్యల సోమయాజుల అన్నపూర్ణయ్య, పీతాంబరం వేంకట కృష్ణమాచార్యులు మున్నగువారి ఉపన్యాసాల తర్వాత 10-30 కు వందనవాచకంతో సభ ముగిసినది.

వార్తావళి

తెనాలి శ్రీ సాయి భక్తసమాజం (రిజిస్టర్డు) వారు కట్టుతున్న శ్రీ సాయి మందిరం సహాయార్థం గన్నయ్య, పులిపాటి, పూర్ణిమ మున్నగు నటులు నాటకం ఉచితంగా ప్రదర్శించారు. నాటకం వల్ల దాదాపు రు. 25 వందలు వచ్చింది.

రాజమండ్రి కమ్యూనిస్టుపార్టీ సర్వసమావేశం. పి. ఎస్. శర్మగారి అధ్యక్షతన ఈ 18 న జరిగింది.

చిలకలూరిపేటలోని వివిధ నాట్యసమితులు ఏకమై శ్రీ భారతీ నాట్యమండలి స్థాపింపబడినది. గ్రంథి పుల్లయ్యగారు అధ్యక్షులుగా తేలప్రోలు వెంచు నాయుడుగారు కార్యదర్శిగా కార్యవర్గం ఎన్నికలు జరిగినవి.

ఆంధ్రరాష్ట్ర ప్రెస్‌వర్కర్స్ యూనియన్ బెజవాడ బ్రాంచివార్షికోత్సవం ఈ 19 న జో. సత్యనారాయణగారి అధ్యక్షతను జరిగింది. బి. అప్పలస్వామి ఎం. వెంకటేశ్వరరావుగార్లు అధ్యక్ష కార్యదర్శులుగా కార్యవర్గం ఎన్నికలు జరిగినవి.

కంకిపాడు పంచాయతీబోర్డుకు కొండేటి కుటుంబరావు, పోలినేని కృష్ణమూర్తిగార్లు అధ్యక్ష, కార్యదర్శులుగా కార్యవర్గం ఎన్నికలు అయినవి.

మైనవిల్లూరులో ఈ 19 న చేనేతవారి సభ కోటినాథం వీరాస్వామిగారి అధ్యక్షతను జరిగింది. చల్లా సత్యకీర్తి, తిప్పాకోట మల్లేశ్వరరావు, అల్లం మాణిక్యాలరావుగార్లు మాట్లాడారు.

బెజవాడ మ్యునిసిపల్ ఎంప్లాయీస్ యూనియన్ వారిసభ పీసా లక్ష్మణరావుగారి అధ్యక్షతను జరిగింది.

పెల్లటూరు రైతుసంఘ సర్వసమావేశం ఈ 20 న పి. వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతను జరిగింది.

పామర్రు విద్యార్థిసంఘం వార్షికోత్సవం ఈ 17 న బొప్పన కోటేశ్వరరావుగారి అధ్యక్షతను జరిగింది.

తూర్పు గోదావరిజిల్లా బోగంమేళం నిషేధ ప్రచారకసభ ఈ 21 న పోకల సత్యనారాయణ రావుగారి అధ్యక్షతను రామచంద్రపురంలో జరిగింది. బంగకవి బాపిరాజుగారు అధ్యక్షులుగా మల్లాది కామేశ్వరరావుగారు కార్యదర్శిగా ఒక కమిటీ ఏర్పాటు అయింది.

తణుకులో ఈ 19 న జిల్లా విద్యార్థి సంఘ కార్యవర్గ సమావేశం జరిగింది. జిల్లా వైజ్ఞానిక మహాసభ సెప్టెంబరులో భీమవరంలో జరపటానికి నిర్ణయించారు.

తాడేపల్లిలో డా. ఆరాధ్యగారి అధ్యక్షతను మంగళగిరి ఫిర్కా ఆంధ్రవైద్య మండలి సభజరిగింది. కె. వి. శర్మగారు అధ్యక్షులుగా, గోలి సుబ్బారావుగారు కార్యదర్శిగా కార్యవర్గం ఎన్నికలు అయింది.

గన్నవరం తాలూకా రైతుసంఘ సమావేశం ఈ 16 న కపిలేశ్వరంలో అట్లూరి శ్రీమన్నారాయణగారి అధ్యక్షతను జరిగింది.

వెంకటగిరి డివిజన్ రైతుసంఘ వార్షిక సభ రాటకొండ వరసింహారెడ్డిగారి అధ్యక్షతను మన్నూరులో జరిగింది. పొలాయపల్లి, అత్తివరం గ్రామాల్లో రెండు సభాపోస్టాఫీసులు కావాలని తీర్మానించారు.

ఆంధ్రరాష్ట్ర రజక సేవాసంఘ కార్యవర్గంవారు ఈ 21 న సమావేశమై కొజ్జరపు సత్యనారాయణగారి మృతికి సానుభూతిని తీర్మానించారు.

ఒంగోలు తాలూకా కాంగ్రెసు అసెంబ్లీవారు పమిడిపాడులో ఈ 20 న రామచంద్రుని వెంకటప్పగారి అధ్యక్షతను సభచేశారు. బాచిన సుబ్బారావు, కొజ్జరాజు అమ్మయ్యగార్లు మాట్లాడారు.

కర్నూలుతాలూకా నూడూరు చేనేత పారిశ్రామిక సంఘం ఛేమారెడ్డిగారి అధ్యక్షతన, ఈ 22 న సమావేశం అయింది. అధికారులు పారిశ్రామికులకు నూలుపెట్టెలను మొదటివలె సప్లయి చేయాలని తీర్మానించారు.

పైడా వెంకటనారాయణ జమీందారుగారి అధ్యక్షతను యానాంలో యంగ్ మెన్స్ లైబ్రరీ వార్షికోత్సవం ఈ 19 న జరిగింది.

నెల్లూరుతాలూకా పల్లెపాడు రైతుసంఘ సర్వసమావేశం అట్లూరి రంగయ్యగారి అధ్యక్షతను జరిగింది.

ఘంటసాల చేనేత పారిశ్రామిక కార్యవర్గసభ ఈ 20 న కాతరపు నాగేశ్వరరావుగారి అధ్యక్షతను జరిగింది.

అనంతపురం విద్యార్థికాంగ్రెస్ సర్వసమావేశం ఈ 22 న కె. సి. బాలయ్యగారి అధ్యక్షతను జరిగింది. పి. నారాయణప్పగారు అధ్యక్షులుగా, పి. రామకృష్ణారెడ్డిగారు కార్యదర్శిగా కార్యవర్గం ఎన్నిక అయింది.

ఒంగోలు తాలూకా కాంగ్రెసు అసెంబ్లీవారు పమిడిపాడులో ఈ 20 న రామచంద్రుని వెంకటప్పగారి అధ్యక్షతను సభచేశారు. బాచిన సుబ్బారావు, కొజ్జరాజు అమ్మయ్యగార్లు మాట్లాడారు.

కర్నూలుతాలూకా నూడూరు చేనేత పారిశ్రామిక సంఘం ఛేమారెడ్డిగారి అధ్యక్షతన, ఈ 22 న సమావేశం అయింది. అధికారులు పారిశ్రామికులకు నూలుపెట్టెలను మొదటివలె సప్లయి చేయాలని తీర్మానించారు.

పైడా వెంకటనారాయణ జమీందారుగారి అధ్యక్షతను యానాంలో యంగ్ మెన్స్ లైబ్రరీ వార్షికోత్సవం ఈ 19 న జరిగింది.

నెల్లూరుతాలూకా పల్లెపాడు రైతుసంఘ సర్వసమావేశం అట్లూరి రంగయ్యగారి అధ్యక్షతను జరిగింది.

ఘంటసాల చేనేత పారిశ్రామిక కార్యవర్గసభ ఈ 20 న కాతరపు నాగేశ్వరరావుగారి అధ్యక్షతను జరిగింది.

అనంతపురం విద్యార్థికాంగ్రెస్ సర్వసమావేశం ఈ 22 న కె. సి. బాలయ్యగారి అధ్యక్షతను జరిగింది. పి. నారాయణప్పగారు అధ్యక్షులుగా, పి. రామకృష్ణారెడ్డిగారు కార్యదర్శిగా కార్యవర్గం ఎన్నిక అయింది.

కంపౌండరుల శిక్షణ

మధురాను ప్రభుత్వంవారు కంపౌండరుల శిక్షణ క్రమం మార్చిరి. స్కూలు ఫైనలు ప్యాసయినవారిని చేర్చుకొని పదిహేడు నెలలు శిక్షణ యొసంగి, తరువాత 8 నెలలు మదరాసు జనరలు ఆస్పత్రియందు శిక్షణ యొసంగెదరు.

ఖమ్మంపెట్టు విజ్ఞాన నికేతన మనకు భవనంలేని లోటు తీర్చడానికి యీగారాములు, ఆకుల పూర్ణానందం, సుగ్గల అక్షయలింగం సుప్తగార్లు ప్రయత్నిస్తున్నారు. యీగారాములుగారు దానం ఇచ్చిన స్థలంలో భవననిర్మాణం ఈ 15 న ప్రారంభించబడింది.

నంబ్యాలలో యువజన సంఘంవారు ఈ 19 న భాదాం లక్ష్మీపతి సుప్తగారి అధ్యక్షతను సమావేశమైనారు. మేడంచిన్న సుబ్రహ్మణ్యం సుప్తగారు అధ్యక్షులుగా, మారం లక్ష్మయ్య సుప్తగారు కార్యదర్శిగా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. వార్షికోత్సవాన్ని సెప్టెంబరులో జరుపుటకు తీర్మానించారు. వంటచెరుకు విషయమై తగచర్య తీసుకోవలసిందని ప్రభుత్వాన్ని కోరారు.

ఉండి బోర్డు హైస్కూలులో ప్రఖ్యాతాంధ్ర విద్వాంసులుగా పనిచేసిన కలిదిండి బంగారురాజుగారు భీమవరం కాలేజికి వెళుతూన్న పరదర్శనంలో వారికి పౌరులు వీడ్కోలు విందుచేశారు.

మంగళగిరిలో స్థానిక హైస్కూలు విద్యార్థులు గాంధీచౌకులో జాతీయ పతాక పునఃప్రతిష్ఠ చేశారు. పి. ఆదినారాయణగారు జండాను ఎగరవేశారు. డాక్టర్ ఎం. ఆర్. ఆరాధ్య, ఎస్. బి. రంగారావుగార్లు మాట్లాడారు.

చింతలపూడి మిడిల్ స్కూలు పేదవిద్యార్థుల సహాయం నిమిత్తం రు 200 ల నిధి వసూలు చేయబడింది. ఈనిధి కమిటీకి జల్లిపల్లి పుల్లయ్యగారు అధ్యక్షులు, పులిపాటి శ్రీరాములుగారు కార్యదర్శి.

కంచికచర్లలో గ్రామ యువజనసంఘ సమావేశం దొడ్డపునేని బుచ్చిరామయ్యగారి అధ్యక్షతను ఈ 17 న జరిగింది. గ్రామంలో రాత్రి పాఠశాలలు, ఆటలు, డిబేట్స్ మొదలైన కార్యక్రమం అమలు జరపటానికి నిశ్చయించారు.

జగ్గయ్యపేటలో జగ్గయ్యపేట సబ్‌తాలూకా హిందూమహాసభ సంఘం స్థాపించబడింది. చారుసుంట్ల లక్ష్మీకాంతరావుగారు అధ్యక్షులుగా యద్దనపూడి యూజ్జవల్కలశర్మగారు కార్యదర్శిగా కార్యవర్గం ఎన్నికలు జరిగినవి.

బి. కోటయ్య (చీరాల జాతీయరచనా మండలి అర్థసైజు)గారు వర్గా జిల్లా వచ్చిన సందర్భంలో ఏటూరులోని జాతీయ రచనా మండలివారు 'జగం'గారి అధ్యక్షతను సమావేశమైనారు. కోటయ్యగారు తాము చూచివచ్చిన విశేషాలను వివరించారు.

కృష్ణాజిల్లా యువజన సంఘ వర్కర్ల సమావేశం బెజవాడలో కొండపల్లి దశరథరామయ్యగారి అధ్యక్షతను ఈ 12, 13 లలో జరిగింది.

భరగడ్ పూరులో శ్రీ యువజన సంగీత సాహిత్య సంఘమువారు యీ 11 న శ్రీ కృష్ణలీలాభారం నాటకాన్ని ప్రదర్శించి వచ్చిన ఆదాయాన్ని తేనుగు విద్యాపీఠ భవన నిర్మాణానికై విరాళం ఇచ్చారు.

మూపాడు పంచాయితీకోర్టు యెన్నిక యీ 15 న జరిగింది. జనాబ్ మహమ్మద్ దస్తగిర్ సాహెబ్‌గారు అధ్యక్షులుగా, అయితా సుబ్బారాయుడుగారు ఉపాధ్యక్షులుగానూ యెన్నిక అయినారు

రాజమండ్రి రజక సేవాసంఘం వారు యీ 12 న సమావేశమై, సంఘీయులు కృతిని, కులగౌరవాలను కాపాడాలని ప్రబోధించుకున్నారు.

ఈపూరిపాలెంలో ఆకురాతి రంగనాయకులుగారి అధ్యక్షతను గ్రామ చేనేత సంఘంవారు యీ 17 న సభ చేశారు. ప్రగడ కోటయ్య, అక్కల కోటయ్య బూదాటి ఆదియ్యగార్లు మాట్లాడారు.

నడివాడలో తాలూకా రైతు సంఘ సాధారణ సమావేశం వంగపాటి రంగారెడ్డిగారి అధ్యక్షతను యీ 18 న జరిగింది. బుడమేటి ప్రాజెక్టు నిర్మాణానికి వెంటనే పూనుకోవాలి. తాలూకాను యిరుప పనిముట్ల కోటాను హెచ్చించమనీ ప్రభుత్వాన్ని కోరారు.

మాదల వెంకటప్పయ్యగారి అధ్యక్షతను నూజివీడు తాలూకా రైతు సంఘ కార్యవర్గ సమావేశం యీ 18 న జరిగింది. వడ్లకట్ట చెరువుసరించి తీర్మానంచేశారు.

పమిడి కొండలపాలెంలో గ్రామరైతు సంఘంవారు ద్రోణవల్లి సర్వప్రసాద్‌గారి అధ్యక్షతను యీ 17 న సభ చేశారు. అట్లూరి శ్రీమన్నారాయణగారు మాట్లాడారు.

కూచిపూడి లో రా. గె. పార్టీ సభ్య సమావేశం యీ 17 న జరిగింది. సుందరరావు, కె. రాధాకృష్ణమూర్తిగారలు బ్లాంకైట్ ప్లాను, ఫీపుల్సు ప్లానలను గూర్చి ప్రసంగించారు. జాస్తి రాజారావుగారిని ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకొన్నారు.

మహామ్స్ పిల్సు

అనలైన దాంపత్యసౌఖ్యమునకు

మోనిలేకయే చురుకుగాను, గ్యారంటీగాను పనిచేయును. పిన్నలు పెద్దలుకూడ ఉపయోగింపవచ్చును. సంపూర్ణయౌవనమునకు పదిమాత్రలుగల ఒకపెట్టె చాలును ఏ వయసులోనైన, యే సమయాన గూడ ఒక మోతాదు అయినప్పటికి అద్భుతంగా గుణమిచ్చును. "మహామ్స్ పిల్సు" అనగా - మేరొందిన డాక్టరు మహామ్స్ వైట్ పిల్సు - ఈవారి తీసికొనుట ప్రారంభించి, నిండు యౌవనము గాంపత్యసౌఖ్యము కొరకు పొందకూడగా. ధర పెట్టె 1-కి రు. 10 పోస్టేజి ప్రత్యేకము. అందరు పెద్దకమిస్టులవద్ద దొరకును.
ఏజంట్లు: ఆప్సా అండ్ కో., 286, వైనాబజారువీధి, మద్రాసు

"టెక్కలిమందులు"
లివర్ & స్ప్లీన్‌లను గ్యారంటీగా
నయముచేయు దివ్యౌషధములు.
డాక్టరు జగన్నాథశతపది అండ్ సన్స్, నౌపడా.
ప్రాంచి:—గవర్నరుపేట, బెజవాడ.
(అన్నిచోట్ల దొరకును)

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.
సామానులకు గుర్తులు వేయుట

సరుకులు, పార్శెల్సు సరియైన అడ్రెసుకు రవాణా కాకుండ లిప్పురవాణా కావడమువల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుచున్నవి. సరిగా రవాణా కాకపోవడము చాలవరకు సామగ్రులు సంపువారు, రవాణా చేయుటపనుండు, సామానులపైన సరిగా అడ్రెసువ్రాయకపోవడము, పాతసుగ్గులు, అడ్రెసులు పూర్తిగా తెరిపివేయకపోవడము కారణములై ఉన్నవి.

2. ప్రజలకు ఈ యిబ్బంది తొలగించవలె నని రైల్వేవారలు శ్రద్ధవహించియున్నారు. ఈ యుద్దేశముతో యిరుయాలసున తెలియపరచుదేమనగా: 1945-వ సం॥ సెప్టెంబరు 1-వ తేదీ లగాయతు

(i) సామానులమీద యింగ్లీషులో స్పష్టముగాను పూర్తిగాను సామానులు చేరవలసినవారిపేరు, ఇనీషియల్ లేదా స్వంతి మార్కులు, చేరవలసినస్టేషను వ్రాయనిచో రవాణాకు ఏ సామానును తీసికొనబడదు.

(ii) తోళ్లసంచులు లేక కట్టలు, పంచ్లు లేక కూరగాయల బుట్టలు, నూనె మఱియు నెయ్యి పాత్రలు, సరిగా సుగ్గులు వేయుటకు వీలులేని యితర కడ్డీల కట్టలు లేదితర సామానులకు, తోలుతోగాని లోహముతో గాని, కొయ్యతో గాని ఒక బిళ్ల ప్రతి కట్టకు లేదా సామానుకు, సరుకు పంపించే స్టేషనుపద్ద, సామగ్రులు పంపువారు కట్టిపైన చెప్పిన సుగ్గులు వ్రాయవలెను.

3. పూర్తి వాగన్ బరువుకు సరిపోని సామానుల కన్నిటికిని, నుజ్జీయు ఒక గేసుంచి మజీయొక గేసుకు సామానులు మార్చవలసినపుడు పూర్తివాగను బరువుకు సరిపోయినను అట్టిసామాను లన్నిటికిని పైసూచనలు వర్తించును.

అట్లు ఒక గేసుండి మజీయొక గేసుకు సామానులు మార్చనవసరము లేని యెడల పూర్తివాగను బరువుకు సరిపోయిన సామానులలో కనీసపక్షము నూటికి పదిసామానులకైనను పై చెప్పిన సుగ్గులు వేయవలయును.

4. ఈ నిబంధనలు ప్రొత్తలికావని ప్రజలకు జ్ఞాపక మెరుపరచునుయున్నవి. గత కొన్నిసంవత్సరములుగా యీ మరణులను కఠినముగా అమలుపరచుటకు నిర్బంధించలేదు. కాని ప్రస్తుత పరిస్థితులవలన యీ నిబంధనలు ముఖ్యముగా ప్రజలు అనుసరించునట్లు చేయుట అత్యావశ్యకమైయున్నది. కావున ప్రజలు పూర్తిగా తోడ్పడెదరని ఆశింపబడుచున్నది.

బియ్యం, పిండిమిల్లు యజమానులారా
యెమెరీ వాడుకదారు అందరికి
"అలిరాక్సు" సింతెటిక్ యెమెరీ
"అలిరాక్సు" సరియైన యెమెరీ
"అలిరాక్సు" వస్త్రపు డిపార్టుమెంటువారిచేతను, ఇండియన్ రైల్వేలచేతను అమోదింపబడి కొనబడుచున్నది. తయారుచేయువారు:
THE SHEVROY BAUXITE PRODUCTS CO., Ltd., Yercaud P. O.
ఇతర వివరములకు:—
M/s GORDON WOODROFFE & CO., (Madras) Ltd.,
Post Box No 42, : : MADRAS.


కాంతి
సోపుతో
మీ చర్మమును ఆర

రాష్ట్రపతి ఆజాదుగారి ప్రకటన

కాంగ్రెస్ సంఘాల నిషేధం పూర్తిగా తొలగాలి

శ్రీనగరు, (కాశ్మీరు) ఆగస్టు 23: కాంగ్రెసు అధ్యక్షులైన మౌలానా అబుల్ కలాం ఆజాదుగారు యీ క్రింది రీతిగా ఒక ప్రకటన చేశారు.

కొన్ని రాష్ట్రాల ప్రభుత్వములు కాంగ్రెసు సంఘములమీద నిషేధపు ఉత్తరువులను సడలించాయి. ఇంకను పూర్ణస్వాతంత్ర్య నిరోధములను పూర్తిగా తొలగిస్తేనేగాని పోరాటపు సంపూర్ణ స్వాతంత్ర్యముతో తమ అభిప్రాయములను వెల్లడించి పోట్లనీయజాలరు. రాజకీయ నిర్బంధితులందరును అన్నిరకాలవారున్నూ విడుదల కావాలి. స్వాతంత్ర్య నిరోధపు ఉత్తరువులు గాని, అనుజరుపబడని అరెస్టు వారంటులుగాని రద్దుచేయాలి. ఇవన్నీ త్వరగా జరిగితేనే తప్ప సన్నిహితమైన స్థితి దేశంలోను. యుద్ధసమాప్తి ఇంకా కనుచూపుమేరలో ఉండగానే వైస్రాయి వెనుకటి అపచారాలన్నీ 'మన్నించండి, మరచిపోండి' అనేపాట మొదలు పెట్టాడు.

యుద్ధం పూర్తి అయింది. గనుక, వెనుకటి వైషమ్యాలన్నీ విస్మరించి నూతన స్నేహసంతో నిష్కల్మషముగా న్యాయపోరకానను ఉపక్రమించాలి. గడచిన విషమకాల పరిస్థితులలో ప్రపంచమంతా సంక్షోభించిన సమయంలో సంభవించిన విషయములనన్నింటిని పాతిపెట్టవలెను.

పరస్పర సద్భావ సహకారములు లనెడి పునాదులపై భవిష్యద్భారతాభ్యుదయమును నిర్మించవలెను. రాజకీయ ప్రపంచములో కొన్ని సంఘముల వారికే స్వేచ్ఛ నొసంగి మరికొన్ని పార్టీలవారిని మినహాయించడం న్యాయం కాదు. కాంగ్రెసు సోషలిస్టు పార్టీ విషయములో ప్రభుత్వమువారు భిన్నభావమును చూపుట తగదు. యుద్ధం సాగవలసిన దినములలో గవర్నమెంటు వారు ఏ ధోరణి నవలంబించి యుండినప్పటికి, యుద్ధానంతరం యిప్పుడు గవర్నమెంటువారు వెనుకటివంతా మరచిపోవాలి మన్నించాలి. వెనుకటి విద్వేషములను ఇకముందు చూపకూడదు. కాంగ్రెసు సోషలిస్టుపార్టి యెడల బ్రిటిషు కార్మికపక్ష ప్రభుత్వము ద్వేషభావము వహింపరాదు. ఈ సోషలిస్టువార్టీ కాంగ్రెసులోని అంతర్భాగం. ఈ సోషలిస్టు పార్టీని నిషేధించినట్లయితే కాంగ్రెసు సంస్థమీద పూర్తిగా నిషేధం తొలగింపబడినట్లుగా ఎంమాత్రము వీలు లేదు. కాబట్టి కాంగ్రెసు సోషలిస్టుపార్టీ మున్నగు దేశాభిమాన సంస్థలన్నింటిమీదను నిషేధపు టుత్తరువులు తొలగించాలి. ఈ పార్టీలవారందరును రానున్న ఎన్నికలయందు స్వేచ్ఛగా పాల్గొనుటకు అవకాశముండాలి. కాబట్టి వెనుకటి ద్వేషవైషమ్యములను పూర్తిగా తొలగించవలసియున్నది.

స్టేటుకౌన్సిలు ఎన్నికల నియమాలు

కొన్ని కొత్తసవరణలు

న్యూఢిల్లీ, ఆగస్టు 24: స్టేటుకౌన్సిలు ఎన్నికల నియమాలలో యీ క్రింది కొత్త సవరణలు ఆగస్టు 25 వ తేదీ ఇండియా గెజిటులో ప్రకటింపబడెను. 1. స్టేటు కౌన్సిలులో కొత్తగా ఒక నామినేటెడ్ సభ్యునికి ఒక ఎన్నిక సభ్యునికి రెండు స్థానాలు ఏర్పాటుచేసి సభ్యుల మొత్తమును బర్మా వెరుకాకముందు ఉండినటువంటి మొత్తానికి తీసుకొని రావలెనని ఉద్దేశ్యమైయున్నది. బర్మా విభజనపూర్వం స్టేటుకౌన్సిలులో 60 సభ్యులు ఉండిరి. 2. బొంబాయి మహమ్మదీయేతర నియోజకవర్గంనుండి సింధును తొలగించి ఆనియోజకవర్గానికి 3 స్థానాలు యివ్వడమగును. 3. సింధులో ఒక కొత్త మహమ్మదీయేతర నియోజకవర్గం ఏర్పాటు చేస్తారు.

(ఆ. ప్రె.)

మదరాసు రేడియో

ఆగస్టు 28 మంగళవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30: సా॥ 5-30 డి. శ్యామల. మ॥ 2-10: సా॥ 7-15 విద్వాంసులు. మ॥ 2-30 యస్. ఏ. కుప్పుస్వామి. సా॥ 4-30 పిల్లలకై తెలుగులో ప్రసారం. రా॥8-0 కూతమంగలం శ్రీనివాసన్. రా॥ 10-0 రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; తెలుగులో వార్తలు. సా॥ 7-0 రంగస్థలం కార్యక్రమం. సా॥ 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 యస్. ఆర్. కృష్ణయ్యర్. (మురళి) సా॥6-0 తాళవాద్యకచ్చేరి. రా॥ 8-0 మదరాసులో వలె. రా॥ 10-0 రికార్డులు.

జిన్నాకు ఆంధ్రముస్లిం ప్రశ్న

మీ నిర్మాణకార్యక్రమం ఏమిటి?

రాజమండ్రి, ఆగస్టు 19: కాంగ్రెసు నిర్మాణ కార్యక్రమం ముస్లిం విధ్వంసక కార్యక్రమ మన్న జిన్నాగారి 12 తేదీ ఉపన్యాసము గూర్చి విశాఖపట్నం వాస్తవ్యులు జనాబ్ ఫరీదుల్ జఫా అనే బాబూలాల్ గారు ఇలా తెలుపుచున్నారు:

"జిన్నా పాకిస్థాన్‌వాదులు చెప్పుట సమంజసం కాదు. తమ నిర్మాణ కార్యక్రమం ఏమో, దానివలన ముస్లిం ప్రజలకు కలుగుచున్న లాభ మేమో వారు తెల్పుట న్యాయం. ఖిలాఫత్ పద్ధతి మహమ్మదీయ స్త్రీలపై అనేక వేలమందికి రాట్నపు శ్రమవలన బీహారు, అస్సాం, యు.పి.సి.పి, ఆంధ్ర రాష్ట్రాలలో జీవనాధారం ఏర్పడుచున్నది. మద్య నిషేధం అవసరమని మహమ్మదువారు చెప్పియున్నారు. వారు రాట్నమును ప్రోత్సహించి యున్నారు. అన్యమత సమానం మహమ్మదీవారి మతములో ప్రధానము. దీనినిగూడా జిన్నాగారు ఖండింతురా?"

బందరు విద్యార్థి సభలు

బందరు, ఆగస్టు 20: విద్యార్థిసంఘం వారు మొన్న ఉదయం నాలిలాల గోపాలకృష్ణయ్యగారి అధ్యక్షతన వైజ్ఞానిక మహాసభలు చేశారు. ఆంధ్రాంగ్ల భాషలలో వక్తృత్వపు పోటీలు జరిగినవి. కంభంపాటి సత్యనారాయణగారు ప్రారంభించారు. తెన్నేటి సూరిగారు ధర్మాన్ని గురించి ఉపన్యసించారు. మునిమాణిక్యం నరసింహారావుగారు 'మాట'ను గురించి హాస్యధోరణిలో మాట్లాడారు.

నిన్న సాయంత్రం కంభంపాటి సత్యనారాయణగారి అధ్యక్షతన పురమందిరంలో పట్టణవిద్యార్థి మహాసభ జరిగినది. యస్. వి. నరసయ్యగారు సభను ఉపక్రమిస్తూ విద్యావిభాగంలోని లోపాలను వివరించారు. డాక్టరు కె. వెంకటరామశాస్త్రి, వాలిలాల గోపాలకృష్ణయ్యగారలు ఉపన్యసించారు.

అన్ని దేశాలలోను టెక్నికల్ కాలేజీలద్వారా సంపదవృద్ధి చేసుకుంటున్నట్లే ఇక్కడకూడా చేయగలందులకు ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు సర్కారు జిల్లాలోను, రాయలసీమలోను టెక్నికల్ కాలేజీలను నెలకొల్పవలెనని సభవారు తీర్మానం చేశారు. ఇంకా అనేకవిషయాలపై తీర్మానించారు.

బ్రహ్మోత్సవం ఏర్పాట్లు

తిరుపతి, ఆగస్టు 23: సెప్టెంబరులో జరిగే బ్రహ్మోత్సవ యాత్రీకుల సౌకర్యార్థము పాకలు వేయించి శాశ్వతంగా కొన్ని కట్టడాలు కట్టిస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం కమిషనరు ఏ. జమరాంనాయుడుగారు ఆంధ్రపత్రిక విలేఖరితో చెప్పారు. నీటి సౌకర్యములు, అంగడి సౌకర్యములుకూడా కలిగిస్తారు. స్వామివారి దర్శనానికి యాత్రికులు బారులుతీరి నిలచి ఒకరొకరే పోవలసియుండును. ఎండ వాన బాధలేకుండా యీ యేర్పాటు చేస్తారు. ప్రయాణ సౌకర్యాలున్ను, అంబష్టు సౌకర్యాలున్నూకూడా చేయిస్తున్నారు.

మహిళా కాంగ్రెసు శిబిరం

శ్రీమతులు సూర్యదేవర రాజ్యలక్ష్మమ్మ, గోళ్లమూడి రత్నమ్మగార్లు యిలా వ్రాస్తున్నారు:

మాగంటి బాపినీడు, ఆచార్యరంగా, అయ్యదేవర కాళేశ్వరరావుగార్ల ఆధ్వర్యాన చేబ్రోలులో పై శిబిరం సెప్టెంబరు 15 నుంచీ నిర్వహింపబడుతుంది. భోజన వసతులు ఉచితం. దరఖాస్తులు సెప్టెంబరు 7 లోగా చేరాలి.

అరండేలుమృతికి పరామర్శ

నిడదవోలు, ఆగస్టు 24: కీ॥ శే॥ అరండేలుగారి అస్థికలను గంగాజలంలో కలపబోతున్న వారి భార్యా రుక్మిణీదేవిని దివ్యజ్ఞాన సామాజికులును ఇతరులును రైలు స్టేషన్‌వద్ద చూచి పరామర్శచేశారు.

రాజమండ్రి

జిల్లాజడ్జి పి. సి. సుందరం అయ్యంగారి అధ్యక్షతన వీరేశలింగ పురమందిరంలో 21 న కీ॥ శే॥ అరండేలు స్మారకసభ జరిగినది. అరండేలుగారి సేవలను కొనియాడుచూ యస్. నరసింహ అయ్యంగారు, నందూరి బంగారయ్య, మద్దాలి వేంకటాచలం, అవసరాల రామారావు, అవసరాల రంగారావు, యం. హబీబుల్లా సాహెబు, కాకరపర్తి సత్యనారాయణగారలు ఉపన్యసించారు. సభవారు పరామర్శ తీర్మానంచేశారు.

మద్రాసు విశ్వవిద్యాలయం

1945 జూలైలో జరిగిన పాశ్చాత్య భాషల డిప్లమో పొందినవారు.

జర్మను

నెం. 8 9 12 13 18* 20 21 22 23* 24 25 28* 34 35*

ఫ్రెంచి

నెం. 1 6 7 12* ప్రతిభతో.

ఆంధ్రవిశ్వవిద్యాలయం

డిసెంబరులో తిరిగి వాల్తేరు ప్రయాణమా?

గుంటూరు, ఆగస్టు 23: ఆంధ్రవిశ్వవిద్యాలయము యుద్ధ మోకువుచే 1942 లో వాల్తేరునుంచి ఇక్కడికి బదిలీవచ్చిన తర్వాత రాయలసీమ విద్యార్థులు, నెల్లూరు విద్యార్థులు హెచ్చుమంది వచ్చుటకు వీలైనది. అన్నితరగతులలోను విద్యార్థుల సంఖ్య హెచ్చినది. కాని వచ్చే డిసెంబరులో ఆర్ట్సు కాలేజీలను, విశ్వవిద్యాలయం ఆఫీసును వాల్తేరుకు మార్చెదరనీ, వైస్‌చాన్సెలరు ఇందుకు చురుకుగా పని చేస్తున్నట్లున్న తెలియవస్తున్నది.

తూర్పు గోదావరి పారిశ్రామిక మహాసభ

రాజమండ్రి, ఆగస్టు 22: తూర్పు గోదావరిజిల్లా పారిశ్రామిక మహాసభనిన్న సాయంత్రం విక్రమహాలులో త్రిపురం ప్రకాశరావుగారి అధ్యక్షతన జయంగా జరిగినది. ఆహ్వాన సంఘాధ్యక్షుడు వెన్నేటి సత్యనారాయణగారు రాజమండ్రి ఖనిజసంపత్తిని గురించి విపులంగా ముచ్చటించారు.

అనేకసంస్థల స్వాగతపత్రాలు కృతజ్ఞతతో అందుకొన్నమీదట మద్రాసు ప్రభుత్వపు పరిశ్రమల డైరెక్టరు అబ్బాస్ ఖలీలీగారు సభను ప్రారంభించారు. పారిశ్రామికంగా రాజమండ్రి అభివృద్ధికి పల్లరుతోన్నవలె నన్నారు. ఇండస్ట్రియల్ స్కూలును రాజమండ్రిలో స్థాపిస్తే నేషనల్ స్కూలు తోటను కట్టడాలతో సహా దొరతనంవారికి ఇస్తామని స్కూలుకమిటీ అధ్యక్షుడు శివరాజు రామారావుగారు చెప్పినందుకు ఖలీలీగారు కృతజ్ఞత తెలిపారు. రామారావు ఆర్టుసొసైటీవారి పనిని కొనియాడి తనసహాయముచేస్తామన్నారు.

అనంతరం సభాధ్యక్షుడు పురం ప్రకాశరావుగారు పారిశ్రామికాభివృద్ధినిగురించి వివరంగా ఉపన్యసించారు.

సభవారు కొన్ని తీర్మానాలు పరిశ్రమలకు సంబంధించినవిచేశారు.

అబ్బాస్ ఖలీలీగారు నిన్న ఆనపత్తిలోని గోపాల్ గ్లాస్‌వర్క్సు చూచారు. నిన్న సాయంత్రం నాశం రాజారావుగారు వారి గౌరవార్థము అల్పవిందుచేశారు.

గుంటూరులో ప్రకాశంనిధి కమిటీ

గుంటూరు, ఆగస్టు 21: టంగుటూరు ప్రకాశంనిధికి ఉప్పటూరి వెంకటప్పన్నారావుగారు అధ్యక్షుడుగాను, నేతి నలపతిరావు, చావలి సూర్యనారాయణ పి. ఆదినారాయణ గుప్తగారలు కార్యదర్శులుగను నిన్న సాయంత్రం ఆహ్వాన సంఘంవారు ఎన్నుకొన్నారు.

బల్లిపాడు

ఆంధ్రకేసరి ప్రకాశం పంతులుగారు 19 తేదీ సాయంత్రం వచ్చినపుడు బల్లిపాడు గ్రామసేవాసంఘంవారును, ఊరిపెద్దలును కౌన్సిలిచ్చి సత్కరించారు.

శివదేవునిచిక్కాల

ప్రకాశంగారు 19 న వచ్చినపుడు గ్రామప్రముఖులు స్వాగతపత్రాలు, కానుకలు యిచ్చి సత్కరించారు. ఆపైన సభానంతరము అల్పవిందు చేయడమైనది.

పుసులూరి దొమ్మీ కేసు

మరి 4 గురి అరెస్టు

నిడుబ్రోలు, ఆగస్టు 23: పుసులూరి దొమ్మీకేసు చార్జిషీటు ఒంగోలు జాయంటు మేజస్ట్రేటు కోర్టులో దాఖలు చేసే నిమిత్తం పోలీసువారు ముద్దాయిలను హాజరుపరచ తీసుకుపోయినారు. లోగడ 20 మందికి తోడు మరి 4 గురిని అరెస్టు చేశారు. నిన్న పొన్నూరు సబ్ మేజస్ట్రేటు సమక్షంలో ముద్దాయిలను విచారించు కోవడమే ఆపదానికి దేశమిస్తున్న అర్థమనిన్నీ రంగాగారన్నారు. దీనివలన ధనిష్ట సామ్రాజ్య తంత్రములకు ప్రతికూలమైన వర్గాలలోనే పరస్పర విభేదాలు పొడమజూపినవని వారు జెల్లడించారు. యుద్ధకాలంలో మజ్దూర్‌లకు, బత్తాలు యెక్కువై, యుద్ధబత్తాలు, బోనస్‌లుకూడా ఇచ్చారు. కాని ఇదేమీ పురోగమనం కాదు. మనలక్ష్యం తరతమ విభేదాలు లేని సంఘాన్ని సృష్టించడమూ, ప్రజాసామాన్యాన్ని పెట్టుబడిదారు పీడననుంచి విమోచనమొనర్చుటయనూ, ఈగమన్యం వైపుకు మనం ఈ మూడేళ్లలోనూ ఒక అడుగైనా పురోగమించలేదు.

ఉపన్యాసం ముగిస్తూ, "హిందుస్థాన్ మజ్దూర్ సేవక్ సంఘ్" నాయకత్వాన ఉద్యమాన్ని నడపవలసిందని రంగాగారు వర్కర్లకు సలహా ఇచ్చారు.

ఎన్నికలలో కాంగ్రెసే గెలవాలి

మా. అనంతశయనంగారి హెచ్చరిక

తిరుపతి, ఆగస్టు 22: కేంద్రశాసనసభ్యుడు శ్రీమాన్ యం. అనంతశయనం గారిని కేంద్రరాష్ట్రీయ శాసనసభలకు జరగబోయే ఎన్నికలనుగురించి అడగ్గా అందుకు హర్షిస్తూ కాంగ్రెసు పోటీలేకుండానే అన్ని స్థానాలూ గెలుస్తుందన్నారు. జాతీయ ముస్లిములు ప్రత్యేక నియోజకవర్గాలలో నుంచుకువచ్చి ముస్లింలీగు వారిని ఓడిస్తారని నమ్మకంగా చెప్పారు. అన్ని స్థానాలూ కాంగ్రెసుకే లభించేలాగు ఇప్పటినుంచీ ధనం సేకరించి దేశం యావత్తూ అన్ని పక్షాలవారూ పాటుబడాలి. దేశం ముందుకుపోకుండా స్వరాజ్యానికి అడ్డుపడుతున్న వెనుక వీకుడు పక్షాలకు అప్పటికిగాని సరైన జవాబు దొరకదన్నారు. హిందూమహాసభవారు ఎన్నికలలో కాంగ్రెసును ఎదిరించవలె ననుకుంటం సర్వంకాదని అనంతశయనం గారు అన్నారు. జాతీయ ముస్లిములను బలపరచి హిందూమహాసభవారు జనరల్ స్థానాలను కాంగ్రెసుకు వదిలేసి ఊరుకోవాలి. గాంధిజీ చెప్పిన 25 ఏండ్లకు హిందూసభవారు బిరుదాలు త్యజించడం కాలాతీతమైనా మంచిదే. కార్యక్రమం మిగిలినది కూడా చేసి కాంగ్రెసుతో విరోధించే బదులు హిందూమహాసభ కాంగ్రెసులో లీనం కావలెనని అనంతశయనం గారు హెచ్చరించారు. బెంగాల్ జాతీయవాదులు కేంద్రశాసనసభలో ఏమంతచేయలేకపోయినారు. కాంగ్రెసుతో విడిపోకుండా పనిచేస్తే ఎంతో బాగుండేది. శాసనసభలో కాంగ్రెసు సాయంలేనిది లాభంలేదన్న యీ ఏజేళ్ళ అనుభవంతో నైనా జాతీయ హిందువులు ఇకనుంచీ కాంగ్రెసునే ఆశ్రయిస్తారని అనంతశయనంగారు ఆశించారు.

కాంగ్రెసుకు విజయం చేకూర్చాలి

గిద్దలూరు, ఆగస్టు 22: పొదిలకుంటపల్లిలో తాలూకా ఎసెంబ్లీ కార్యదర్శి ఈదుల బలరామిరెడ్డిగారి అధ్యక్షతన సభ జరిగింది. పిడతల రంగారెడ్డి (అ. భా. కాం. కమిటీసభ్యులు) గారు కాంగ్రెసు సంస్థకావించిన పోరాటాలను వివరించారు. కేంద్రరాష్ట్ర ఎసెంబ్లీలకు ఎన్నికలు జరిగేపక్షంలో అందరూ కాంగ్రెసును బలపరచి, కాంగ్రెసుకు విజయాన్ని చేకూర్చాలని చెప్పారు.

పిడతల రంగారెడ్డి, ఈదుల బలరామిరెడ్డి, పాపగట్ల నారాయణరెడ్డి, ఎం. నరసింహులుగారలు కొమరవోలు ఫిర్కాలోని నిర్మాణ కార్యక్రమనిధి వసూళ్లకు సంచారంచేస్తున్నారు.

కాంగ్రెసు మజ్దూర్ ఆఫీసు

రంగాగారి అభిభాషణ

న్యూఢిల్లీ, ఆగస్టు 24: కాంగ్రెసు మజ్దూరు సేవకుల సమావేశంలో నేడు ఆచార్యరంగా కాంగ్రెస్ మజ్దూరు కార్యాలయంయొక్క ప్రారంభోత్సవము జరిపిరి.

ఢిల్లీలో కార్మికోద్యమాన్ని బలపరచడానికి, మజ్దూర్ సేవకులకు తగిన విద్యా నాయకత్వ సహాయాలు ఇవ్వడానికి ఈ కార్యాలయం స్థాపింపబడినది.

సమావేశంలో రంగాగారు రెండు గంటలసేపు ఉపన్యసించారు. "కిసాన్ మజ్దూర్ ప్రజా రాజ్" అనే పదానికి గల తాత్పర్యం వివరించారు. జాతీయ అంతర్జాతీయ సంఘటనలను పర్యవలోకించి, రంగాగారు ఉద్యమాలలోను ఆశయాలలోనూ విస్తృత సాధించుటమే ప్రజాసామాన్యానికి శ్రేయస్కరమని నిరూపించారు. ప్రజానియంతృత్వము అనే పదము భారతదేశంలో అర్థవిహీనంగా ఉండదనిన్నీ, జనాభాలో 2 పాళ్లు మిగిలిన 98 పాళ్లను స్వలాభార్థమై వినియోగించుకోవడమే ఆపదానికి దేశమిస్తున్న అర్థమనిన్నీ రంగాగారన్నారు. దీనివలన ధనిష్ట సామ్రాజ్య తంత్రములకు ప్రతికూలమైన వర్గాలలోనే పరస్పర విభేదాలు పొడమజూపినవని వారు జెల్లడించారు. యుద్ధకాలంలో మజ్దూర్‌లకు, బత్తాలు యెక్కువై, యుద్ధబత్తాలు, బోనస్‌లుకూడా ఇచ్చారు. కాని ఇదేమీ పురోగమనం కాదు. మనలక్ష్యం తరతమ విభేదాలు లేని సంఘాన్ని సృష్టించడమూ, ప్రజాసామాన్యాన్ని పెట్టుబడిదారు పీడననుంచి విమోచనమొనర్చుటయనూ, ఈగమన్యం వైపుకు మనం ఈ మూడేళ్లలోనూ ఒక అడుగైనా పురోగమించలేదు.

ఉపన్యాసం ముగిస్తూ, "హిందుస్థాన్ మజ్దూర్ సేవక్ సంఘ్" నాయకత్వాన ఉద్యమాన్ని నడపవలసిందని రంగాగారు వర్కర్లకు సలహా ఇచ్చారు.

నీ మాటల ధోరణిని బట్టి, ఇదియంతయు నీస్వయం కృషివల్లనే జరిగినదని తోచును. కాని, నేను నిలువచేసిన ధనమే నీ లైయినింగ్‌నకు వినియోగపడినదన్న విషయము మరువకుము, బాగుగనే చేసితిని. కాని, నేను వెనుక వేసిన ధనమే లేకున్నచో నేడు నీవు మంచి యుద్యోగములో నుండవు".

ఇది నేటికి 12 సంవత్సరముల కాలములో సగర్వియైన తండ్రికి, ఆనంద భరితుడగు కుమారునికి, జరుగు సంభాషణయని యూహింపవచ్చును. కాని ఇది కేవల మూహాప్రాయమే కాదు. మన దేశము గొప్ప యభివృద్ధి నొందనున్నది. మన యువకులకు మంచి తరుణములు రానున్నవి. అభివృద్ధికై భారత దేశమునకు పెట్టుబడి కావలెను. యువకుల చదువునకు లైయినింగ్‌నకు ధనము కావలయును. జాగ్రత వలన, పొదుపు వలన, నీవు దీనికి సహాయపడ గలవు.

రేపటికై నేడే జాగ్రతపొదుపు చేయగలిగినంత నిలువ జేయుము

కాని నీవు వెనుక వేసిన ధనమును భద్రపై, నీకవసరమైనప్పు డందు బాటులోనుండు మార్గములయందు పెట్టబడిగా నుంచుట మాత్రము మరువకుము.

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లు, ప్రభుత్వపు బుణము, పోస్టు ఆఫీస్ సేవింగ్స్ బాంక్ ఎక్కౌంట్లు, ఇన్స్యూరెన్స్, కోఆపరేటివ్ సొసైటీలు, సేవింగ్స్ బాంక్ ఎక్కౌంట్లు, భద్రమైనవి, లాభకరమైనవి కూడాను. భూములు, ఆస్తులు, ఇండ్లు, సరకులు, తయారు వస్తువులు, నగనాణ్యములు. కొనుటలో నీ ధనమునకు ప్రమాదము లెమ్మనకుము. ఈ రోజులలో ధనమునకు తగిన విలువ వీనికి లేదు. భవిష్యత్తునకై భద్రముగా నిలువచేయుము.

గవర్నమెంటు అఫ్ ఇండియా ఫైనాన్సు డిపార్టుమెంటు వారిచే ప్రచురింపబడినది. AAA 11



NC/20

Edited, Printed & Published by S. Sa[illegible] Prasad at the Andhra Patrika Press. No. 7, Thambu C[illegible] Street, G. T. Madras.